లఘు వ్యాకరణము

6వ తరగతి

రచయిత
విశ్వనాధ వేంకటేశ్వర్లు
ఉభయ భాషా ప్రవీణ

ఓరుగల్లు మల్టీపర్పస్ కరెస్పాండెన్స్ - వరంగల్

వెల 0- 0-0

ప్రతులు 1 00

494.8275
C.8189

1957

7224

జాగృతి ప్రింటింగ్ ప్రెస్,
వరంగల్

విషయసూచిక

★

పాఠము	విషయము	పుట
	పీఠిక	1
1.	అక్షర సమామ్నాయము	1
2	శబ్దనములు-తద్భవములు	7
3	కళలు-దుర్వితపరిక్కృతికములు	14
4	వాక్యము	22
5	విభక్తులు	33
6.	భాషాభాగములు	39
7.	వచనము	45
8	లింగము	53
9	సర్వనామములు	62
10.	భాషాభాగములు (సింహావలోకనము)	72
11	సంధి	80
12	విరామ సంజ్ఞలు	87

పీఠిక

మనము మాట్లాడునది భాష

ఈ ప్రపంచమున్నందనేక భాషలున్నవి

జను లొకరి భావముల నొకరికిఁ దెలియునట్లు తెలుపు కొన్ని ధ్వనులను వర్ణము లందురు. ఆ వర్ణములు కొన్ని కూడి మాటలు లేక శబ్దము లగును. ఆశబ్దములు కొన్నికూడి వాక్యమగును. ఆ వాక్యములు జనుల యభిప్రాయమును దెలియఁజేయు చుండును. ఈ వాక్యములకే భాష యని పేరు.

ప్రపంచమున సంస్కృతము, తెనుఁగు, ఆంగ్లము, ఉర్దూ, హిందీ మొదలగు భాషలనేకము లున్నవి

వానిలో మన భాష తెనుఁగు భాష దీనిని తెలుఁగు భాష యనియు నాంధ్రభాష యనియుఁ బిలుతురు. మన మాంధ్రులము ఆంధ్రులు మాట్లాడు భాష యాంధ్రభాష

ఇట్లు భాష యేర్పడుటకు వాక్యములు కావలయును గదా వాక్యములకుఁ బదములు, పదముల కక్షరములు అక్షరములకు ధ్వనులు మూలములుగా నున్నవి.

మనుజున కొక భావము జనించినప్పుఁ డాతఁ డొక ధ్వనిని గాని కొన్ని ధ్వనులను గాని చేయును ఆ ధ్వనులే యక్షరి రూపములను బొందు చున్నవి అక్షర మనఁగా నాశనము లేని దని యర్థము

మన యాంధ్ర భాష సంస్కృత భాష యొక్క బిడ్డ అనఁగా నాంధ్రభాషలోని యనేక శబ్దములు సంస్కృత భాష నుండి తీసికొనఁబడినవి సంస్కృతము సర్వ భారతీయ భాషలకుఁ తల్లి ఆంధ్రభాష దాని వలననే పుట్టినది

వ్యాకరణ మనఁగా విభాగ మని యర్థము భాషలోని శబ్దముల యందలి ప్రకృతిని ప్రత్యయమును విభాగము చేసి చూపునది వ్యాకరణము వ్యాకరణము తెలియని వాని వ్రాత తప్పుల తడక యగును కావున బాలురు తెనుఁగు వ్యాకరణము చదివి కొన్నచో దప్పులు లేకుండ వ్యాస రచనము చేయవచ్చును

ఆంధ్ర భాష యందమైన భాష యని పేరు గాంచినది ఇది వినుట కింపుగా నుండు భాష దీనిని పాశ్చాత్య దేశముల యిటాలియను భాష యని పాశ్చాత్యులు కూడఁ బొగడిరి

ఈ భాషా వ్యాకరణము మనము నేర్చుకొందము.

1. పాఠము

అక్షర సమామ్నాయము

మన యాంధ్రభాష సంస్కృతము నుండి పుట్టినదని చెప్పి కొంటిమిగదా

సంస్కృతభాషకు వర్ణము లేబది

వర్ణములు రెండు విధములు :— అచ్చులు హల్లులు.

సంస్కృతమున నచ్చులు పదునాఱు.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ః

హల్లులు ముప్పదినాలుగు

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ ళ

ఆంధ్ర భాషకు వర్ణము లేబదియాఱు

అచ్చులు పందొమ్మిది

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఃఁ

హల్లులు ముప్పది యేడు

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ
త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల వ
శ ష స హ ళ క్ష.

సంస్కృత భాషలోని యక్షరములకుఁ దెనుఁగు భాష లోని యక్షరములకుఁగల భేదమును గమనింపుము

అచ్చులలో సంస్కృతములో లేని మూఁడక్షరములు కొత్తగా వచ్చి కలసినవి

ఇవి మూఁడును సంస్కృతములో లేవు

ఁ ఇది యఱసున్న ఇది తెనుఁగు మాటలలో నుండి వాని కానునాసికోచ్చారణము కలిగించుచున్నది పోఁత పోఁక సాఁగు చెలఁగు కఁగు ఇట్టి శబ్దములయందు అఱ సున్న సహజముగా నుండును దీనిని సిద్ధశకటరేఫమందురు.

వాఁడు సాఁగఁదీయు కోఁగు గోఁగు– ఇట్టి శబ్దముల యందు వ్యాకరణవిధులవల్ల నఱసున్న వచ్చి చేరును దీనిని సాధ్యశకటరేఫ మందురు.

ఎ ఒ— ఇవి హ్రస్వ వక్రములు. ఇవి సంస్కృత మున లేవు.

ఈ పై యక్షరములున్న శబ్దము లన్నియుఁ దెనుఁగు శబ్దములని మనము గుర్తుపట్టవచ్చును

ఇఁక హల్లులలో మఱి మూఁడక్షరములు కొత్తగా వచ్చి కలసినవి

ద్ ద్
ద ద ఱ

చ్ జ్
చ ఝ విని రెంటిన దంత్య చ జ లందును

దంతములకోఁ బలుకు వానిని దంత్యము లందురు.

సంస్కృతములో చ జలు తాలవ్యములు అనఁగాఁ దాఁటువ్రుల (దవుడల) సాహాయ్యమున నుచ్చరింపఁ బడునవి కాని చ్ జ్ జలు మాత్రము దంత్యములు తెనుఁగులో ఇ ఈ ఎ ఏ లకోఁ గూడిన చ జలు తాలవ్యములు చిలుక చీమ చిక్కన చెలిమి, చేట మొ ఉ ఊ ఒ ఓలతోఁ గూడినవి దంత్యములు చుక్క చుట్టము చూను, చూడి మొ నవి

ఱ ఇది శకటరేఫము అనగా బండిఱా. తెనుఁగులోఁ గొన్నిశబ్దములందుఁ బుట్టుకకోడనే బండిఱా యున్నది.

చుఱుకు ఎఱుకు మఱపు విఱుపు తెఱచు తొఱ్ఱి, జెఱ్ఱి మఱ్ఱి మొ॥

౮. సామాన్య రేఫము

వీనిలోఁ గూడి తెనుఁగున హల్లులు ముప్పదియేడైనవి ఇట్లు తెనుఁగు భాషయందు అచ్చులు కూడి 56 అక్షరములగుచున్నవి

క ఖ గ ఘ ఙ	క వర్గము
చ ఛ జ ఝ ఞ	చ వర్గము
ట ఠ డ ఢ ణ	ట వర్గము
త థ ద ధ న	త వర్గము
ప ఫ బ భ మ	ప వర్గము
య ర ల వ	అంతస్థములు
శ ష స హ ళ	ఊష్మములు.

హల్లు లిట్లు వర్గములుగా విభజింపఁబడును ఇవి ముప్పది యేడని తెలిసికొంటిమికదా

అచ్చులలో అ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఓ ఔ వీనిని దీర్ఘాచ్చులందురు

అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ ఇవి హ్రస్వాచ్చులు

ం ఁ ః ఇవి ఉభయాక్షరములు అనఁగా వీనియందు అచ్చుల ధర్మము హల్లుల ధర్మము జంటగా నున్నవి.

హల్లులను ప్రాణులు వ్యంజనములు నందుము. అచ్చులను స్వరములు ప్రాణములు నందుము అచ్చుల యొక్క సాహాయ్యము లేనిదే హల్లులను బలుకుట సాధ్యము కాదు

క్ ఖ్ చ్ ఛ్ ట్ ఠ్ త్ ప్

వినిని జూడుము. అన్ని హల్లుల స్వరూపము నింతియే వీని నుచ్చరింప వలయు ననఁగా వీని కొక యచ్చును జేర్చ వలయును

క్ + అ = క, ఖ్ + అ = ఖ ప్ + అ = ప

ఈ విషయము మీ కైదవ తరగతియందుఁ జెప్పఁబడినది ఇట జ్ఞాపకార్థము దిఙ్మాత్రముగ నుదాహరించితిమి.

హల్లు లొక దాని క్రింద నొకటి వచ్చిన దానిని ద్విత్వ హల్లందురు.

క్క చ్చ త్త ప్ప మ్మ జ్జ య్య ఇట్టివి ద్విత్వ హల్లులు

రెండుగాని యొక్కువ హల్లులు గాని కూడిఁయొన్నచో దానిని సంయుక్త హల్లు అందురు

క్ష్ చ్మ ఙ్క్ర మ్య ఇట్టి వానిని సంయుక్త హల్లు లందురు

కార్తన్న్యము— ఈ శబ్దమును జూడుము ఇందలి రెండవ యక్షరము సంయుక్త హల్లు. ర్కార, తకార

సకార, సకార యకారములు గూడి యీ మాట్లు ఏర్పడినది
ఇల్లు తక్కిన వాని నెఱుంగునది

అభ్యాసము ౧

1 తెలుఁగున నచ్చు లెన్ని? అవి యేవి?

2 తెలుఁగున హల్లులెన్ని? అవి యేవి?

3 సంస్కృతమున లేని యక్షరములు తెలుఁగున నెన్ని వచ్చి కలిసినవి? అవి యేవి?

4 ఁ, ఁ వీని నేమందురు? వీనిని గుఱించి నీకుఁ దెలిసినది వ్రాయుము

5 హల్లులను విభజించి చూపుము

6. దీర్ఘాచ్చులు, హ్రస్వాచ్చులు నేవి ?

7 ద్విత్వ సంయుక్త హల్లులను రెండు మూఁడింటిని వ్రాసి చూపుము

2 పాఠము

తత్సమములు

మన భాష సంస్కృతము నుండి పుట్టిన దని చెప్పి కొన్నాముగదా సంస్కృతమునుండి పుట్టుట యనగా నందలి శబ్దము లీ భాషలో వాడుకలోనికి వచ్చుట సంస్కృత శబ్దములు మన భాషలోనికి వచ్చినప్పుడు కొన్నిమార్పుల నంది వచ్చును ఆ మార్పులను బట్టి యీ శబ్దములను రెండు తరగతులుగా విభజించిరి

తత్సమములు తద్భవములు

తత్సమములను చూచి మిందుగా దెలిసికొందము

తత్ + సమములు తత్ అనగా నా సంస్కృత భాష దానితో సమముగా నుండుటచే శబ్దములు తత్సమములు.

తత్ + భవములు ఆ సంస్కృత భాష నుండి భవములు అనగా బుట్టినవి తద్భవములు

ఈ శబ్దము ను జూడుము

సింహః మేఘుఁ లోకః పృచ్ఛఁ ధనమ్ వనమ్
మాతా జామాతా ధనవాన్ శ్రీమాన్ బుద్ధిమాన్.

ఇవి యన్నియు సంస్కృత శబ్దములు.

ఇవి తెనుఁగులో వాడఁబడు నప్పు డెట్లు మార్పు నందునో పరికింపుము.

సింహఃఁ	సింహము
మేఘఃఁ	మేఘము
లోకఃఁ	లోకము
వృక్షఃఁ	వృక్షము
ధనన్	ధనము
వనమ్	వనము
మాతా	మాత
జామాతా	జామాత
ధనవాన్	ధనవంతుఁడు
శ్రీమాన్	శ్రీమంతుఁడు
బుద్ధిమాన్	బుద్ధిమంతుఁడు

తెనుఁగులో శబ్దముల చివర డు ము వు- అను ప్రత్యయములు చేరును.

ప్రత్యయము చేరనిదే శబ్దమునకు స్వరూపముగాదు ప్రత్యయము శబ్దమునకుఁ బ్రాణము వంటిది

రామఃఁ ఇది సంస్కృత శబ్దము దానినిఁ దెనుఁగు

లోనికిఁ దెచ్చునప్పుడు చివరినున్న విసర్గమును దొలగించి రామ యను దానిని దీసికొందును. రామ యనునది ప్రాతిపదిక లేక ప్రకృతి- దానికి గు అను ప్రత్యయము కలుపఁ బడును ఆ ప్రత్యయము వచ్చు నప్పుడు దాని వెనుక పుంలింగమును దెలుపు ఉ ప్రత్యయము వచ్చి చేరును. రామ+ఉ=రాము రాము+డు=రాముఁడు అని యగును

శ్లో లోక+ము సింహ+ము వృక్ష+ము గృహ+ము వన+ము

మాతా జామాతా ఈ శబ్దములు సంస్కృతమున ఋకారాంతములు తెనుఁగున నవి దీర్ఘ మును బాపి మాత జామాత యని రూపముల నందును

బుద్ధిమాన్ శ్రీమాన్ ధనవాన్ ఈ శబ్దములను సంస్కృతమున మతుబంతము లందును ఇవి తెనుఁగు లోనికి వచ్చునప్పుడు బుద్ధిమంతుఁడు శ్రీమంతుఁడు ధనవంతుఁడు నను రూపముల నందును

ఈ పై శబ్దముల నన్నింటిని దత్సమము లందును.

సంస్కృతము	తత్సమము
రామ	రాముఁడు
శంభుః	శంభువు
కవిః	కవి

సంస్కృతము	తెలుగు
గౌరీ	గౌరి
పిత్రృ	పిత
గౌః	గోవు మొ

ఇవియుఁ దత్సమములు అనఁగా నొక్క తెలుఁగు పర్యాయము మాత్రముచేరి తెనుఁగున వాడఁబడు శబ్దములు తత్సమము లని గుర్తించుకొనుము

తద్భవములు

తద్భవము లనఁగా నా సంస్కృతము నుండి పుట్టినవి. పుట్టట యనఁగాఁ బెక్కు మార్పుల నందుట. శబ్దములు పొందు మార్పులు నాలుగు విధములు లోపము ఆగమము, వికారము వ్యత్యాయము. లోప మనఁగాఁ బూర్తిగాఁ గన బడకుండఁ బోవుట ఆగమ మనఁగా నొక కొత్తి యక్షరము వచ్చుట వికారమనగా మార్పు వ్యత్యాయ మనగా నొకదాని కొకటి యగుట.

సంస్కృతము	తద్భవము
చంద్రః	చందమామ
రథః	అరదము
యమః	జముఁడు
కుడ్యమ్	గోడ
ఆకాశః	ఆకసము

చంద్రుఁ ఈ శబ్దము చందిమామ అని యైనది దకారములోని కారవడి లోపించినది మామ యను నది యాగమముగా (కొత్తగా) వచ్చినది

రథుఁ- అరదము అకార మాగమము. థకారము దకారముగా వికారము (మార్పు) నొందినది

యమఁ- జముఁడు. యకారము జకారముగా వికారము నొందినది

కుడ్యమ్- గోడ. కు గోగా మాఱినది డ్య లోని కారవడి లోపించినది

ఇట్లు వర్ణలోప వర్ణాగమ వర్ణవికార వర్ణవ్యత్యయముల నొంది తెనుఁగున వాడఁబడు శబ్దములను దద్భవములందురు

సంస్కృతములో సంబంధము లేకుండ మన దేశములో ననాదిగా వాడుకలో నున్న శబ్దములను దేశ్యములందురు

కోఁట ఇల్లు చెట్టు బల్ల తీఁగె ఆకు ఎద్దు చీలిక మొదలగునవి దేశ్యములు

వ్యాకరణ నియమము లేక యిష్టమువచ్చినట్లు వ్రాయు పదములను గ్రామ్య మందురు ఆ పదములను మనము వాడరాదు

తింటాడు వెస్తాడు కొస్తాడు, ఉంటూంది మొ

ఇట్లు తెనుఁగుభాష తత్సమ తద్భవ దేశ్యగ్రామ్యము

లని నాలుగు విభములు అందు గార్హ్యము వాడుకకుఁ బనికిరాదు తద్భవ దేశ్యములను గలిపి యచ్చ తెనుఁగనియు నందును

కాని యింత చెప్పినను సంస్కృత శబ్దముల నుండి తెనుఁగు శబ్దములను వేఱుగా గుర్తించుట కొంచెము కష్టము

వానికిఁ గొన్ని కొండ గుర్తు లున్నవి

ఋ ౠ ఌ ౡ ః (విసర్గము) ఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ ఫ, భ శ ష

ఈ యక్షరములను బరిహరింపుము

అచ్చులలో నైవక్షరములు ఌ ౡ ఋ ౠ ఃఁ

హల్లులలో క వర్గము ట వర్గము త వర్గము ప వర్గముల యందలి 2 4 5 అక్షరములు ట వర్గము త వర్గము ప వర్గముల యందలి 2 4 అక్షరములు ఊష్మములలోని ఁ ష యను రెండక్షరములును- మొత్తము 19 (పంతొమ్మిది) యక్షరములు సంస్కృత శబ్దముల యందు మాత్రమే యుండును

ఋణము పితృఋణము క్షత్రము గ్రాకారము దుఃఖము ఖడ్గము ఘటము అఙ్కము చాఛ ఝషము యజ్ఞము మఠము ఢాక్షము మథనము బాధ ఫలము విభువు శతకము షండుఁడు

ఇవి యన్నియు సంస్కృత శబ్దములు వీని యందు దెలుఁగు పర్యాయము లున్నవి కావున నివి తక్కినములు

ఎ ఒ చ ఛ జ ఝ ఞ ఈ చూఅక్షరములు కేవలము తెలుఁగు శబ్దముల యందే యుండును సిద్ధమైన యర్థాను స్వారము తెలుఁగు మాటల యందు మాత్రమే యుండును.

అభ్యాసము — ౯

1 ఆంధ్రీభాషలోని కర్ణాటకాది విభక్తులు

2 అంగు వాడుకకు బనికిరాని కర్ణముల నేమందురు?

3. సంస్కృత కర్ణములలో మాత్రమే యుండు నక్షరము లెవ్వి?

4 సంస్కృత కర్ణములలో మాత్రమే యుండు నక్షరము లెవ్వి?

5. తెలుఁగులో మాత్రమే యుండు నక్షరము లెవ్వి?

3. పాఠము

కళలు, ద్రుతక్కృతికములు

ఆంధ్ర భాషలోని శబ్దములను రెండు వర్గములుగాఁ విభాగింప వచ్చును.

కళలు ద్రుత ప్రకృతికములు అని నాని పేర్లు

నకారము ద్రుతము.

ద్రుత మనఁగా నొకప్పుడు లోపించుచు నొకప్పుడు నిలచుచు మఱియొకప్పు డనేకరూపాంతరములను బొందు నట్టిది యని యర్థము తెనుఁగులో నకార మనేక శబ్దముల యందు సహజముగా నుండును అనేక విధములైన మార్పుల నందుచుండును. ఈ నకార చరిత్రమును బూర్తిగాఁ దెలిసి కొన్నచోఁ దెనుఁగు వ్యాకరణము సగము తెలిసికొన్నట్లే యని యెంచ వచ్చును

ద్రుతము అంతము నందుఁ గల పదములు ద్రుతాంతములు లేక ద్రుత ప్రకృతికములు ద్రుతము ప్రకృతిగాఁ గలిగినవి ద్రుత ప్రకృతికములు అవి కానివి కళలు. అనఁగా ద్రుత మంత మందు లేని పదములు కళ లన్నమాట

మన భాషయం దేవి కళలో, యేవి దుత పకృతి కములో యీ కింద నిరూపింపఁ బడును.

కళలు

పకృమా విభక్తి పత్యయములు కై పట్టి యొక్క-యను పత్యయములు కళలు

ఇక్కడ విభక్తి యనఁగాఁ గొంచెము నేర్చుకొన వలయును విభక్తి యనఁగాఁ గారకము. కారక మనఁగాఁ గ్రియను బుట్టించునది యని యర్థము అనఁగా వాక్యము లోని క్రియకును కర్తాదులకుఁ గల సంబంధమును దెలియఁ జేయునది విభక్తి.

ఒక పని జరిగె ననఁగా దాని నెవఁడు చేసెను ఆ ఫలితము నెవఁ డనుభవించెను ఆ పని నతఁడు దేనితోఁ జేసెను దేని కొఱకుఁ జేసెను దేని వలన జేసెను దేని యందు జేసెను ఇట్టి పశ్నములకు సమాధానములు చెప్పుట కవకాశము కలించునవి విభక్తి పత్యయములు.

విభక్తులు ఏడు

పకృమా ద్వితీయ తృతీయ చతుర్థి పంచమి షష్ఠి సప్తమి

ఇంకు లోకములోని మాట లన్నియు మొదట పకృమా విభక్తి యందే యుండును ఏ వస్తువు యొక్క-నామమైనను బకృమ యందే యుండును

ఏ ము వు లు – ప్రథమా విభక్తి

నిన్ ను న్ ల – ద్వితీయా విభక్తి

చేత చే. కోడ కో – తృతీయా విభక్తి.

కై కొఱకు – చతుర్థీ విభక్తి

పట్టి వలన కంటె – పంచమీ విభక్తి.

కిన్ కున్ యొక్క లో లోపల – షష్ఠీ విభక్తి.

అందున్ న – సప్తమీ విభక్తి.

ఈ విభక్తి ప్రత్యయములు లేకుండ వాక్యనిర్మాణము కుదురనే కుదురదు వీనిని చూచి మీరు పై తరగతులలో నెక్కువగా దెలిసి కొందురు

సాధారణముగ నీ ప్రత్యయములు మాటలు కంటి యుండును గావున వాని స్వరూపము వీనిని బట్టి మాఱు చుండును.

ప్రథమా విభక్తి ప్రత్యయములు కిళలు కడా రాముఁడు శేషుఁడు, వృక్షము, వనము, ధేనువు శంభువు, వనములు చెఱువులు ఈ శబ్దము లన్నియుఁ గళలుగా నెఱుంగ వలయును.

ఇట్లే చతుర్థీ విభక్తికిఁ జెందిన కై ప్రత్యయాంతము లైన పదములును

పంచమీ విభక్తికిఁ జెందిన పట్టి ప్రత్యయాంతము లైన పదములును

షష్ఠీ విభక్తికిఁ జెందిన యొక్క' ప్రత్యయాంతము లైన పదములును గళలు.

విభక్తు లేడు గాక సంబోధన ప్రథమా విభక్తి యొకటి యున్నది ఈ విభక్త్యంతములైన పదము లన్నియుఁ గళలు ఓ రామ ఓ సీత ఓయి ధాత ఓయి పిత ఓసి తల్లి ఓ యమ్మ- ఇట్టి వన్నియుఁ గళలు

తెనుఁగులోఁ జాల శబ్దములకుఁ బివరఁ బ్రథమా విభక్తి ప్రత్యయములైన డు ము వు లు కానరావు.

గోడ పిల్లి కుక్క- అన్న చెట్టు మొ

వీనిని స్వీసమ శబ్దము లందురు ఇవి యన్నియుఁ బ్రథమా విభక్తి యఁదే యున్నట్లు భావింప వలయును. ఇవి యన్నియుఁ గళలు

అది అవి ఇది ఇవి మొదలగు సర్వనామములు

ఒకటి రెండు నాలుగు మున్నగు సంఖ్యావాచకములు కళలు

అవ్యయములలో అక్క-టాదులు కళలు.

అక్కట ఆహా బొరా బలే ఏల మొదలగునవి అవ్యయములు సాధారణముగ రెండు రకములు. పుట్టుక

లోనే యవ్యయములుగా నుండునవి కొన్ని – లాక్షణికావ్యయ ములు కొన్ని. పై నుపహరించినవి పరిపదోక్తావ్యయములు అనఁగాఁ బుట్టకలోనే యవ్యయములుగా నున్నవి. అవి యన్నియుఁ గళలు. అసమాపక క్రియలు కొన్ని దృష్టాంత ములు. అవి లాక్షణికావ్యయములు. వచ్చుచుఁ చేసినఁ. మొదలగునవి

అయితే క్వాస్థికములు వ్యతిరేకార్థకములు నైన యసమాపక క్రియలు కళలు

వచ్చి చేసి కొట్టి మొదలగు ఇకారాంతములైన యసమాపక క్రియలు క్వాస్థికములు

చేయక కొట్టక విట్టక– మున్నగు అకాంతములైన యసమాపక క్రియలు వ్యతిరేకార్థకములు.

ఈ రెండు విధములును గళలు

ధాతుఁ విశేషణము లన్నియుఁ గళలు–

వండు వండుచున్న, వండిన వండఁగల వండని మున్నగునవి కళలని తెలిసికోఁ దగును

మాంతములైన సమాపక క్రియలు కళలు.

వచ్చితిమి చేసితిమి మొ॥

రాంతములైన సమాపక క్రియలు కళలు.

వచ్చితిరి చేసితిరి మొ

వాంతములైన సమాపక క్రియలు కళ్ళ

చేసితివి వచ్చితివి వచ్చుచున్నావు మొ॥

ద్యోత ప్రకృతికములు

కళలు కాని పదములు ద్యోత ప్రకృతికములు ఈ పదముల యంతమున నకారము ముండును.

విభక్తి ప్రత్యయములు తెలిసికొంటిరిగదా అందుఁ గళలైన వానిని గుర్తించితిరి. కళలు గాని విభక్తి ప్రత్యయాంతములైన పదము లన్నియు ద్యోత ప్రకృతికములు

రామున్ రాములన్ రాముని చేత, రాముల కోడ రాముని కొఱకు రాముని వలన, రాముని కంటె రామునకు రాముని యందు వనమున.

ఇట్టి వన్నియు ద్యోతాంతములు అనఁగా ద్యోత ప్రకృతికములు

సర్వనామములలో నేను తాను ద్యోతాంతములు

అవ్యయములలోఁ బ్రతిపదోక్తములైన అంతాదులు ద్యోతాంతములు

అంత ఇక, ఎట్ట కేలకు కిమ్మఱ పోలె బలె, పిమ్మట మిగుల మొదలగునవి ద్యోతాంతములు

సముచ్చయాంతములైన పదము లన్నియు ద్యోతాంతములు

రాముఁడుఁ హరియుఁ వాఁడుఁ వీఁడుఁ మొ

అసమాపక క్రియలలో శతృర్థకములు చేదర్థకములు అనంతర్యార్థకములు తుమున్నర్థకములు

కొట్టుచుఁ కొట్టినఁ కొట్టుడుఁ కొట్టఁ.

వీనిని గూర్చి మైదన తరగతిలో మీరు చదివికొంటిరి

ఇట్టి యసమాపక క్రియలు దృష్టాంతములు

సమాపక క్రియలలో ను ని చినుఁగల రూపము లన్నియు దృష్టాంతములు

వచ్చితిని వత్తును రాను వచ్చెదను మొ

వచ్చితిని - ఉత్తమ పురుష - ఏకవచనము

వత్తును - తద్భవార్థక వచనము

రాను - నృతిరేకార్థక ఏకవచనము

వచ్చెదను రాఁగలను- భవిష్యదర్థకైకవచనములు

ఇవి యన్నియు దృష్టాంతములు.

ఆశీరాద్యర్థకములైన ఎడుఁ తఁ పర్యాయాంతము లైన పదములు దృష్టాంతములు

మీరు ధనవంతు లయ్యెడుఁ వర్ధిల్లుమురుగాఁ. మొ

ఇందొక్క- విషయము మాత్రము గుర్తుంచుకొన వలయును. దృష్టాంతములైన పదముల చివర దృష్ట మెప్పుడును నిలుకడగా నుండదు నిలుకడ లేకు గావుననే

దానికి దుర్గత మని పేరు వచ్చినది అది యుండును పోవును అది లేకపోయినను దుర్గతాంశము దుర్గతాంతమే. వచ్చు, వచ్చును. ఇది గుర్తుంచుకోఁ దగును

అభ్యాసము 3

1 దుర్గత మనఁగా నేమి?

1 దుర్గతాంతములైన విధక్రి పర్యాయములను చేర్చుము

8 కళలకు, దుర్గత పర్కృతులకు భేద మేమి?

4 క్రియలలోఁ గళలను, దుర్గతపర్కృతులను జెప్పుము

5 అవ్యయము లంనఁగా ద్రుతపర్కృతి విభాగను చేయుము

4. పాఠము

వాక్యము

భాషకు వాక్యము ప్రధానము ఎంతటి ఎన్ని శబ్దములు వాడినను వాక్య రూపము నొందనిదే వక్త యొక్క యభిప్రాయము ద్యోతకము కాదు అందు వలన భాషకు వాక్యము ప్రధాన మైనది

వాక్యములను మూడు తరగతులుగా విభాగింప వచ్చును

1. సామాన్య వాక్యము
2. సంశ్లిష్ట వాక్యము
3. మహా వాక్యము.

వాక్యమునకు 1) కర్త 2) కర్మ 3) క్రియ ప్రధానములు

కర్త యనగా బనిచేయువాడు.

కర్మ యనగా జరిగిన పని వలని ఫలితమును బొందునట్టి వానిని జెప్పు శబ్దము.

క్రియ యనగా నసలు జరిగిన పని

లోకములో వాక్యము లన్నియును క్రియ నాధారము చేసికొనియే పుట్టును. క్రియ లేనిచో వాక్యము లేదు. ప్రతి వాక్యమునను క్రియ యుండును ఉండకపోయినను వాక్యము యొక్క యర్థమును వివరించు నప్పుడు క్రియను దెచ్చి పెట్టు కొన వలసి యుండును. కావున గ్రియ సర్వవాక్యములకు మూల మని ముఖ్యముగా దెలిసికొనవలయును.

రాముడు రావణుని జంపెను '

ఇది వాక్యము ఇందుగ జంపెను అనునది క్రియ. ఈ క్రియ చంపుట యను నొక పనిని దెలియజేయుచున్నది

ఆ చంపుట యను పనిని జేసినవాడు రాముడు. రాముడు కర్త కర్త యనగా బనిచేసినవాడని కదా కావున క్రియ యొక్క వ్యాపారమునకు ఆశ్రయమైన వాడు కర్త.

క్రియ రెండర్థములను దెలియ జేయును

1 వ్యాపారము. 2 ఫలము

పై జెప్పిన రీతిగా వ్యాపారమున కాశ్రయమైన వాడు, అనగా- ఆ పనిని జేసినవాడు- కర్త.

'క్రియలో నుండు రెండవ యర్థము ఫలము చంపుట' యను క్రియాఫలము నొందినవా డెవడని ప్రశ్నవేసి

కొన్నచో రావణుఁడని సమాధానము వచ్చును గదా చంపిన వాఁడు రాముఁడు చంపఁబడిన వాఁడు రావణుఁడు అందుచేతఁ బై వాక్యము నందు రావణ శబ్దము కర్మ యగు చున్నది

ఇట్లు కర్త కర్మ క్రియ కలిగిన శబ్ద సమూహమును సంపూర్ణార్థము నిచ్చు దానిని వాక్యమందురు

ఇందు మఱియొక విశేషము కలదు వాక్యములు కొన్ని పూర్ణార్థమును దెలిపుఁ జెప్పవు పూర్ణమైన యర్థము నిచ్చు వాక్యమును సమాపకవాక్య మందురు. ఏ వాక్య మందలి యభిప్రాయము పూర్తిగా వ్యక్తమగునో యది సమాపకవాక్య మనఁబడును మఱియొక విధముగఁ జెప్ప వలయు నన్న సమాపక క్రియ కలది సమాపక వాక్యము అసమాపకక్రియ కలది యసమాపకవాక్యము

క్రియలు రెండు విధములు

1 సమాపక క్రియలు. 2. అసమాపక క్రియలు

ఒక పని పూర్తిగా జరిగినట్లు దెలుపునది సమాపక క్రియ

దెచ్చుచున్నాడు దెచ్చెను దేఁగలఁడు దెచ్చును

క్రియల యొక్క రూపములు కాలము వచనము పురుష లింగములను బట్టి మార్పు నొందు చుండును

తెచ్చు ధాతువు

తెచ్చు చున్నాఁడు– వర్తమానకాలము ఏకవచనము ప్రథమ పురుష పుంలింగము

తెచ్చెను– భూతకాలము ఏకవచనము ప్రథమ పురుష పుంలింగము

తెఁగలఁడు– భవిష్యత్కాలము తెక్కిన వన్నియుఁ బై రీతిగనే చెప్పనలయును

తెచ్చును– తద్ధర్మము దీనికిఁ దక్కిన లక్షణము లన్నియుఁ బై రీతిగనే పురుష లింగ, వచనములను బట్టి రూపములను దెలిసికొన వలయును

ఇట్లు సమాపక క్రియలు పూర్తియైన యర్థము నిచ్చు చుండును

అసమాపక క్రియ లిట్లు కాదు అవి పూర్తియైన యర్థము నీయఁజాలవు అవి వాక్యములో నున్నప్పుడు మఱి యొక క్రియపై నాధారపడి యుండును

అసమాపక క్రియ లాఱు విధములు

'వచ్చు' ధాతువు

వచ్చి – త్వార్థకము

వచ్చుచుఁ – శతృర్థకము

వచ్చినఁ – చేదర్థకము

వచ్చుడుఁ – అనంతర్యార్థకము.

రాఁ, రాఁగాఁ – తుమున్నర్థకము

రాక – వ్యతిరేకార్థకము

ఇందు శతృర్థకము వర్తమాన కాలికమైన యర్థమును దెలియఁజేయును క్త్వార్థక మసంపూర్ణముగ నున్న క్రియను, జేదర్థకము వచ్చినచో జేసినచో నను హేతుగర్భితమైన యర్థమును అనంతర్యార్థకము కాఁగల మఱియొక క్రియను సూచించు నర్థమును తుమున్నర్థకము నమ్మటకు పోవ్రటకు నను నిచ్ఛార్థమును దెలియఁజేయును ఈ యసమాపక క్రియలన్నియు వాక్యము నందున్నప్పుడు వాక్యమునకుఁ బూర్తి యర్థము నిచ్చుటకై మఱియొక క్రియపై నాధారపడి యుండును

"రాము డు బడికి వచ్చి చదువుకొనెను"

ఈ వాక్యమున వచ్చి చదువు కొనెను ఈ రెండును క్రియలు

చదువు కొనెను – సమాపక క్రియ.

వచ్చి – అసమాపక క్రియ.

వచ్చి యేమి చేసె నని ప్రశ్న రాఁగాఁ జదువు కొనె నని సమాధానము వచ్చును. కావున 'వచ్చి' యను నస మాపక క్రియ 'చదువు కొనె' నను సమాపక క్రియపై నాధారపడి యున్నది

సమాపక క్రియలో నంతమైన వాక్యము సమాపక వాక్యము.

అసమాపక క్రియతో నంతమైన వాక్య మసమాపక వాక్యము

రాముడు వచ్చెను ఇది సమాపక వాక్యము

రాముడు వచ్చి: ఇది యసమాపక వాక్యము. నిజముగా నిది వాక్యముకాదు దీనిని వాక్యదళము, లేక వాక్యాంశ మన వచ్చును దీని కవయవ వాక్య మనియుఁ బేరున్నది

సామాన్య వాక్యము

ఇక సమాపక వాక్యము లందు మూడు విధములు గలవు.

1 సామాన్య వాక్యము

2 సంశ్లిష్ట వాక్యము.

3 మిశ్ర వాక్యము

సామాన్య వాక్య మనఁగా నొక్క సమాపక క్రియ మాత్రమే గలిగిన వాక్యము

రాముఁడు రావణుని సంహరించెను

ఈ వాక్యము నందు రాముఁడు కర్త. రావణుని కర్మ సంహరించె ననునది క్రియ ఇది సమాపక క్రియ.

ఈ విధముగ నొక్క సమాపక క్రియను మాత్రమె కలిగినది సామాన్య వాక్యము

బాలుఁడు బడికి వెళ్లెను

చాకలి బట్ట లుదికెను

కుమ్మరి కుండలు చేసెను.

ఈ పై వాక్యములు మూడును సామాన్యవాక్యములు. వాని యం దొక్కొక్క సమాపక క్రియ మాత్రమే యున్నది

సంశ్లిష్ట వాక్యము

ఒక సమాపక క్రియ గాని మఱియొక యసమాపక క్రియ యున్నచో నది సంశ్లిష్ట వాక్యమగును

రాముఁ డన్నము తిని బడికి వెళ్లెను

ఈ పై వాక్యమును బట్టి రాముఁడు రెండు క్రియలను జేసినట్లు మనకుఁ దెలియ వచ్చుచున్నది ఒకటి యన్నము తినుట రెండవది బడికి వెళ్లుట. ఈ రెండు క్రియలను జేసిన వాఁడు రాముఁడే ఈ వాక్యమున రాముఁడే కర్త ఇం దొక క్రియ సమాపకముగను మఱియొక క్రియ యసమాపకముగను నున్నవి

తిని – అసమాపక క్రియ

వెళ్లెను – సమాపక క్రియ.

ఇట్టి వాక్యము నందలి సమాపక క్రియ మఱియొక

చ్ఛసమాపక క్రియలతో కూడి యుంటచే నిది సంశ్లిష్ట వాక్యమైనది

సీత తల దువ్వుకొని చున్నము తినెను

అన్న మాచ సీతను బుజ్జగించి యోదార్చెను

రాముఁకు హనుమంతు నెక్కి రావణుని కోఁ బోరెను

జటాయువు రాముని జూచి ప్రాణము వదిలెను.

ఈ పై వాక్యము లన్నింట నసమాపక క్రియ లున్నవి ఇవి చున్నియు సంశ్లిష్ట వాక్యములు ఇట్లు సమాపక క్రియకుఁ బుట్టి నిచ్చు నసమాపక క్రియ లున్న వాక్యములు సంశ్లిష్ట వాక్యము లని యెఱుంగఁదగును

మఱకొక విశేష మున్నది ఇట్టి యసమాపక క్రియలు వాక్యము ర౦ దెన్ని యున్నను సమాపక క్రియ యొక్కటియే యైనచో నది సంశ్లిష్ట వాక్యమే చుకును

విశ్వామిత్రు డు రామలక్ష్మణులను దీసికొని వెళ్లి చు నేకు మహాస్త్రముల నుపదేశించి తాటకును మారీచ సుబాహులను సంహరింపఁ జేసి మిథిలానగరమునకుఁ దీసికొనిపోయి వా రివ్వురకు సీతను నూర్మిళను బెండ్లి చేయించెను.

ఈ పై వాక్యమును గమనింపుఁడు దీని యందు పీట్లుంచఁబడిన నాలు గసమాపక క్రియలు గలవు సమాపక క్రియ మాత్ర మొక్కటియే యున్నది అందు వలన నిది

సంశ్లిష్ట వాక్యమే యగును ఇట్లున్ని యసమాపక క్రియ లున్నను సమాపక క్రియ యొక్కటయే యైనచో నా వాక్యము సంశ్లిష్టవాక్య మని యెఱుఁగ నగును

మహా వాక్యము

వాక్యము నందు రెండు సమాపక క్రియ లున్న చో నది మహావాక్య మగును

మా యింటికి మా మామ నేడు వచ్చెను నాకు బండ్లు మిఠాయి తెచ్చి యిచ్చెను

ఈ పై యుదాహరణములో రెండు సమాపక క్రియ లున్నవి. అవి రెండును వేఱువేఱు వాక్యము లని చెప్ప వచ్చును గాని వక్త (చెప్పు వాఁడు) యొక్కఁడే కాపున వాని నేక వాక్యముఁ గల్పించి వచ్చును ఇట్టిది మహావాక్య మని చెప్పఁ బడును

వానలు కురిసెను పంటలు పండెను

జ్వరము తగ్గినది బాధ పోచ్చినది

సూర్యుఁ డస్తమించెను చీఁకటి వచ్చెను

ఇట్టి వాక్యము లన్నియు మహావాక్యము లని పేర్కొన వచ్చును

ఇట్లు సామాన్య (S mple) సంశ్లిష్ట (Complex) మహా (Compound) వాక్యము లని విభాగము సేయు పద్ధతి

యాంగ్లో వ్యాకరణమును బట్టి వచ్చినది. ఇందు దోష మేమి యును లేదు గాని మన వ్యాకరణములలో నీ పద్ధతి పూర్వము లేదు

వాక్య విభాగము భావమును బట్టి చేయుట సరియైన మార్గము.

1) ఆహా ఈ చందురుడెంత చల్లగ నున్నాడు

2) అయ్యో ఈ రాక్షసుడు నన్ను బాధించు చున్నాడు

3) నీవు పుట్టి యింటికి నప్పుడు వాడు

4) నీవు మా యింటికి రావుగా

ఇందు మొదటిది యాశ్చర్యమును రెండవది సంతాప మును మూడవది ప్రశ్నను నాల్గవది వ్యతిరేక భావమును దెలియజేయు చున్నవి వానిని బట్టి యాశ్చర్యార్థక వాక్యము సంతాపార్థక వాక్యము ప్రశ్నార్థక వాక్యము వ్యతిరేకార్థకము లని వీనికి పేరు పెట్ట వచ్చును ఇట్లే నింద స్తుతి కాక్యార్థకములను బట్టి వాక్యముల కాయా నామములను పెట్ట వచ్చును

వాక్యము నందలి క్రియా స్వరూపమును బట్టి కర్తృార్థక వాక్యము కర్మార్థక వాక్యము నని విభాగమును బూర్వులు చేసిరి

రాముఁడు రావణుని గొట్టను.

ఇది కర్తృస్థక వాక్యము ఇందుఁ గ్రియ కర్తృస్థ కమై యున్నది

రావ ణుఁడు రామునిచేఁ గొట్టఁ బడెను ఇది కర్మస్థఁ వాక్యము ఇందుఁ గ్రియ కర్మస్థకమై యున్నది

కర్త యొక్క వ్యాపారమును దెలియఁజేయుచుఁ గర్త తో సమన్వయించు క్రియ కర్తృస్థకము నందున్నట్లు చెప్పఁబడును.

కర్మ పొందిన క్రియా ఫలమును సూచించుచుఁ గర్మతో సమన్వయించు క్రియ కర్మస్థము నందున్నట్లు చెప్పబడును

ఈ విషయము మీకుఁ బై తరగతిలో విపులముగాఁ దెలియఁజేయఁ బడును

అభ్యాసము ౮

1 క్రియ లెన్ని విధము ల

2 క్రియలను బట్టి వాక్యము లెన్ని విధము లగును?

3 సామాన్య, సంశ్లిష్ట వాక్యముల లక్షణములను దెల్పి యిందా లక్షణము లిమ్ము.

4 మహావాక్య మెట్లు ండును?

5 వాక్య మనగా నేమి?

6 వాక్యముల కెట్లు భేదము లెట్లవచ్చును?

7 కర్తృస్థకము కర్మస్థకము అన నేమి?

5 పాఠము

విభక్తులు

వాక్య నిర్మాణము సరిగాఁ జేయ వలయు నన్నచో విభక్తుల స్వరూపము నెఱుంగ వలయును. శబ్దముఁ గూడిక గదా వాక్యము. వాక్యము నందనేక శబ్దములు పరస్పరము కలసి వాక్యార్థమును బుట్టించు మన్నవి వాక్యము నందుఁ గ్రియ ప్రధాన మని తెలిసి కొంటిమి వాక్యము నందలి శబ్దము లన్నియుఁ గ్రియతో నేకో విధమైన సంబంధమును గలిగి యుండును ఆ సంబంధమును తెలియఁ జేయునవియే విభక్తులు

విభక్తు లనఁగాఁ గొన్ని ప్రత్యయములు అవి శబ్దముల నంటికొని యుండి ప్రతి శబ్దమునకుఁ గ్రియతో నెట్టి సంబంధ మున్నదో తెలివిడి చేయుచుండును

'రాముఁడు రావణుని బాణముతో సీత కొఱకై కోపము వలన రణము నందుఁ గొట్టెను

ఈ వాక్యమును గమనింపుఁడు ఇందు రాముఁడు కర్త కొట్టుట జను వ్యాపారము చేసిన వాఁడు రాముఁడు

కావున నాతఁడు కర్తృ కర్త యెప్పుడును బ్రిథమా విభక్తి యుండే యుండును అనఁగాఁ బ్రిథమావిభక్తి పర్యాయము లైన డు ము వు లు అను పర్యాయములలో నేదో యొకటి కర్తృపదము నంటియుండును

రావణుఁడు- ఈ పదము కర్మ కొట్టుట యను వ్యాపారము వలని ఫలమును బొందిన వాఁడు రావణుఁడు అను చేత నీ పదము కర్మ యైనది కర్మ యెప్పుడును ద్వితీయా విభక్తి యుండే యుండును అనఁగా ద్వితీయా విభక్తి ప్రత్యయములైన ని, ను ల, కూర్చి గుఱించి యను వానిలో నేదో యొకటి కర్మపదము నంటి యుండును

బాణముతో- ఈ పదము కరణము లేక సాధనమును దెలిపఁజేయు చున్నది రాముఁడు రావణుని జేనితో గొట్టునని ప్రశ్న వచ్చినప్పుడు బాణముతో నని సమాధానము కొట్టుట యను వ్యాపారములో బాణము సాధనముగా నుపయోగించినది సాధనమును లేక కరణమును దెల్పు పద మెప్పుడును ద్వితీయావిభక్త్యంతముండును అనఁగాఁ ద్వితీయా విభక్తి పర్యాయములైన చేత చేఁ తోడ, తోఁ అను వానిలో నేదో యొకటి కరణమును దెలుపు పదము నంటి యుండును

సీతకొఱకు- ఈ పదము సంప్రదానమును దెలుపు చున్నది. కొట్టుట యను వ్యాపార మెవరి కొఱ

కొనరింపఁ బడె ననుఁ బ్రశ్నరాగా సీత కొఱ కని సమా
ధానము అసలు సంపాదాన మనఁగానిచ్చుట కై
కొఱకు నను పర్యాయములు సంపాదానమును దెలియఁ
జేయును ఈ పై వాక్యములో సంపాదానము మఱియొక
యర్థమును గలిగి యున్నది. కొట్టుట యను వ్యాపార
మెవని నిమిత్తమై జరిగె ననుప్రశ్నకు సమాధానముగ
సీత యను శబ్దము వాడఁబడినది కొట్టుట యను
క్రియా ఫలమును బొందిన వాఁడు రావణుఁడు అక్రియా
ఫలము వలని సుఖమును బొఁదినది సీత కావున కొట్టుట
యను వ్యాపారము సీత నిమిత్తమై జరిగినది చతుర్థీ
విభక్తి పర్యాయములైన కై, కొఱకు అనునవి యప్పు
డప్పుడు నిమిత్తార్థమునఁ గూడ ప్రయోగింప బడుచుండును.
అందుచేత సీత కొఱ కని వాడఁ బడినది

కోపము వలన - ఇది చతుర్థాదానము ఇదియును
మఱియొక నిమిత్తము అపాదానము కూడ నిమిత్తమునే
సూచించును. వలన కంటె పట్టి యను పర్యాయ
ములు శబ్దముల నంటియుండి నిమిత్తార్థమును దెలియఁ
జేయును కోపము వలన ననుదానిలోఁ గోపము
నిమిత్తము కొట్టుట కొఱ నిమిత్తము కోపము

రణమునందు- ఇది యధికరణమును దెలియఁజేయును
కొట్టుట యను వ్యాపార మెక్కడ జరిగె ననఁగా రణము నం
దని స్థలనిర్దేశము చేయఁబడినది రణము జరిగిన స్థలము

సందని యర్థము అధికరణమనఁగా నాశ్రయము అంమ
న యను పరత్యయము అధికరణార్థమును దెలియఁజేయు
చుండును ఇది సప్తమీ విభక్తి

షష్ఠీ విభక్తి సంబంధమును దెలియఁజేయును రా
ముని పుస్తక మనఁగా రాముని యొక్క పుస్తక మని యర్థము
కదా యొక్క పరత్యయము షష్ఠీ విభక్తి ఇది సంబంధ
మును దెలియఁజేయును. కి కు యొక్క లో లోఁ
ఈ పరత్యయములు షష్ఠీ విభక్తి

ఇట్లు విభక్తి లేఁ అవి పరిచ్ఛిన్నముగా కర్తృ కర్మ
కరణ సంప్రదాన అపాదాన సంబంధ అధికరణార్థములను
బోధించును వానికి సంబంధించిన పరత్యయము లన్నింటిని
డీ యర్థములనే గాక మఱికొన్ని యర్థములఁ గూడఁ దెలియఁ
జేయు చుండును

అక్ష మనఁగా భానము భానము వాక్యమునకు
మూలము జరిగిన వ్యాపారమునకు గల భానము (సంబంధించు
లన్నియు) లన్నియు వాక్యమున నా చూ పరత్యయము
(విభక్తుల) వల్లఁ దెలియు చుండును

ఉదాహరణమునకుఁ బోడిఁ అను పరత్యయము కర
ణార్థమునే గాక సహార్థమును గూడి బోధించును

రాముఁడు సీతతోఁ వనమునకు వెళ్ళెను

సీతతోఁ అను శబ్దము సంబంధ తోఁ అనుప్రత్యయము
సహార్థమును దెలియఁజేయు చున్నది

ఈ వివరము లన్నియు మీకుఁ బై తరగతులలో బోధింపబడును

మొత్తము మీద నీ విభక్తులు వాక్యమునందలి వివిధ శబ్దములకుఁ గ్రియలతో నున్న సంబంధమును దెలియఁ జేయు మండునని ముఖ్యముగఁ దెలియ వలసిన విషయము ఆ సంబంధ మేమి విధముల నుండును. అదియే యేడు విభక్తులుగా వాడుక లోనికి వచ్చినది

విభక్తి ప్రత్యయములు కళా దుర్గితపరికృతికము లను పారమున నీయఁబడినవి అక్కడ దుర్గితాంతము లేవియో కళ లేవియో తెలుపు సందర్భమున వీని పరిచయక్తి వచ్చినది. ఇక్కడ నా ప్రత్యయముల వినియోగము ప్రయోజనము తెలిపఁజేయఁ బడినది

వాక్య నిర్మాణములో నివి యత్యంతోపకారకము లగుట వలన విద్యార్థి వీనిని జక్కగా దెలిసికొన వలయును

ము ము ప్ర లు - ప్రథమా విభక్తి.

నిఁ నుఁ లఁ కూర్చి గుఱించి - ద్వితీయావిభక్తి

తోడఁ తోఁ చేతఁ, చేఁ - తృతీయా విభక్తి.

కై కొఱకుఁ - చతుర్థీ విభక్తి

వలనఁ కంటెఁ పట్టి - పంచమీ విభక్తి

కిఁ కుఁ, యొక్క లోఁ, లోపలఁ - షష్ఠీ విభక్తి

అందుఁ నఁ - సప్తమీ విభక్తి.

ఇంతకు ముందు చెలిపిన రీతిగా నీ విభక్తి ప్రత్యయము లా యా యర్థములను చెలియఁజేయుచు వాక్యములో నా యా శబ్దములకుఁ గిరియ్ నెట్టి సంబంధమును గలిగి యున్నవో తెలియఁజేయు చుండును

విభక్తులు ప్రసిద్ధముగ నే డని యందురే కాని మఱి యొకటి కూడ నున్నది అది సంబోధన ప్రథమా విభక్తి అది మనుజులను బిలుచుట కుపయోగించును ఓ ఓయి ఓరి ఓసి– అనునవి సంబోధన ప్రథమా విభక్తి ప్రత్యయ ములు ఓ రాముఁడ ఓరి భీమ ఓయి తిమ్మ్నడ ఓసి యక్క– ఇట్లు సంబోధనము చేయువఁ పిన చ్ఛ్ఛమున నీ ప్రత్యయములు వాడఁ బడును కావున విభక్తి లెనిమిది యని గ్రహింప వలయును

అభ్యాసము 8

1 విభక్తి లనఁగా నెవ్వి?

2 వాని వలనఁ గ్రియోజన మేమి?

3 అవి క్రియతో నెట్టి సంబంధము కల్గియుండును

4 విభక్తుల ప్రత్యయములను చెప్పును

6. పాఠము

భాషా భాగములు

శబ్దములకు వ్యాకరణము నందుఁ గొన్ని పేర్లు పెట్టఁ బడినవి వానికి భాషాభాగము లని పేరు.

నామవాచకము 2 విశేషణము 3 క్రియ 4 సర్వనామము 5 అవ్యయము 6 సముచ్చయము

ఇందు నామ వాచకము సర్వనామముల గుఱించి యిప్పుడు పరిస్తావించు కొందము

నామ మనఁగా బేరు. వస్తువుల పేర్లన్నియు నామము లని చెప్పబడును నామమును జెప్పు నట్టి శబ్దము నామ వాచకము లోకములో నే వస్తువును దెలుపు సంజ్ఞయైనను నామవాచకమే యగును ఈ నామవాచకములను బలువురు పలు విధములుగా విభాగించిరి ఈ విభాగమును మీ రైదవ తరగతి యందుఁ దెలిసి కొంటిరి ఇక్కడ నింకను గొంచెము విపులముగ నేర్చుకొందము.

నామవాచకమును జాతి గుణ క్రియా ద్రవ్య ములను బట్టి విభాగము చేయవచ్చును అనగా నవి నాలుగు రెఱ్ఱ గుంపు కలవి యగును

1 జాతి నామవాచకములు

2 గుణ నామవాచకములు

3 క్రియా నామవాచకములు

4 ద్రవ్య నామవాచకములు

(1) జాతి నామవాచకములు జాతిని దెలుపును జాతి యనఁగా సమూహము

ఉదా – మనుష్యుఁడు ఆవు గుఱ్ఱము గేదె నల్లి– మొదఁగునవి

ఈ శబ్దము లా యా జాతులను దెలుపు చున్నవి మనుష్యుఁ డనగా మనుష్యజాతికిఁ జెందిన వాఁ డని భావము నల్లి యనఁగా నల్లి జాతికిఁ జెందిన యొక జీవ విశేషము

(2) గుణ నామవాచకములు కొన్ని గుణములను దెలుపు శబ్దములు

ఉదా – ఎఱుపు నలుపు వాడి వేడి చలి తీపి మొ

ఈ శబ్దము లా యా గుణములను దెలుపును ఈ నామవాచకములు సాధారణముగ విశేషణములుగా వాడఁ బడు చుండును

అసలు నామవాచకములు మొత్తము రెండు రకాలు గులుగా వాడుకలో నుండును విశేష్యములు విశేషణములు విశేష్యములు వస్తువులను బోధించును విశేషణములు వాని గుణములను దెలుపు చుండును అవియు

నివియు ననగా విశేషణ విశేష్యములు రెండును నామ వాచకములే ఈ గుణ నామవాచకములు లోకములో నున్న వస్తువుల గుణములను వర్ణించు శబ్దములు

(3) క్రియా నామవాచకములు

లోకములో వ్యవహార మంతయుఁ గ్రియపై నాధార పడి యున్నది గదా ఆ క్రియలు (పనులు) అనేక రూపముల నంది యున్నవి. ఆ క్రియలను దెలుపు శబ్దము లన్నియుఁ గ్రియా నామవాచకములు

ఉదా - చేఁత కోఁత పోఁక పుట్టుక మొ॥

క్రియా నామవాచకము లన్నియుఁ గ్రియల నుండి పుట్టినవే యగుచుండును పై యుదాహరణములను బరిశీలింపుఁడు చేయు ధాతువు నుండి పుట్టినది చేఁత కోయు ధాతువు నుండి పుట్టినది కోఁత పోవు ధాతువు నుండి పుట్టినది పుట్టుక. ఇట్టి నామవాచకములను కృదంతనామవాచకము లనియు నందురు

(4) ద్రవ్య నామవాచకములు.

ద్రవ్య మనఁగాఁ బదార్థము లేక వస్తువు ఆ పదార్థములను లేక వస్తువులను దెలియఁజేయు శబ్దము లన్నియు ద్రవ్య నామవాచకములు

ఉదా - బియ్యము, ఉప్పు పప్పు చింతపండు మొ॥

లోకములో వాడుకలో నున్న వస్తువులను దెలుపునట్టి శబ్దము లన్నియు దివ్యనామవాచకము లగును

ఇట్లు లోకములోని శబ్దము లన్నియు వాని వాని జాతి గుణ క్రియా దివ్యములను బోధించుచు నామవాచకము లని పిలువఁ బడుచున్నవి.

నామవాచకము లనఁగా వస్తువులకుఁ గాని మనుష్యులకుఁ గాని జంతువులకుఁ గాని పెట్టిన సంజ్ఞలు

గాంధి హిందూదేశము రామయ్య పుల్లయ్య

ఇట్టి పేరు లన్నియు సంజ్ఞా నామవాచకములు నిజమున కేనామవాచకమునైన నే వస్తువునకో జంతువుకో సంజ్ఞ యని చెప్పవచ్చును. కాని విభాగము కొఱకు సులభముగ వేర్పాటు చేయుటకును బ్రత్యేకముగఁ బేరులయిన శబ్దములనే సంజ్ఞా నామవాచకము లంరు కాని యీ సంజ్ఞలను జాతి గుణ క్రియా దివ్య నామవాచకములలో వేని యందును గలుపు టకు మార్గము వీలు లేదు

కేవలము సమూహమును దెలుపు నామవాచకము లను సమూహ నామవాచకము లందురు

సైన్యము గెల గుంపు మంద తండా మొ॥ ఇవి కొన్ని సమూహములను దెలుపు చున్నవి గాన వీని కీ పేరు వచ్చినది

ఇ క్లైన్ని విధముల విభాగము చేసినను ముఖ్యముగాఁ దెలిసికొన వలసిన విషయ మేమనగా మనుష్యులు జంతువులు స్థలములు నదులు వస్తువుల యొక్క– పేర్లను నామవాచకము లందును

రాముఁడు భీముడు గాంధి అశోకుఁడు
మనుష్యుల పేర్లు–

నేదై కుక్క– ఆవు సింహము
జంతువుల పేర్లు–

వడాక్సు బొంబాయి ఓసుగల్లు
స్థలముల పేర్లు–

గోదావరి, కృష్ణ కిన్నెంసాని
నదుల పేర్లు–

పుస్తకము కూర పుష్పము పండు
వస్తువుల పేర్లు–

ఈ పేరులను జాగ్రత్తగాఁ బరిశీలించినచో నన్నిటిని జాతి గుణ క్రియా దివ్య సంజ్ఞా నామవాచకములలో నంతర్భవింపఁ జేసి విభాగింప వచ్చును అంతర్భవింపఁ జేయుట యనగా నా యా వర్గమునఁ గలిపి చెప్పుట యని తెలిసికొన వలయును

అభ్యాసము ౬.

1 నామవాచకము లెన్ని విధములు

2 వానిని మఱి యెన్ని విధములుగా విభాగింప వచ్చును

3 సైన్యము, గుంపు మొదలగు నామవాచకముల కే మని పే

4 సంజ్ఞా నామవాచకము అన నేమి? ఉదాహరణము లిమ్ము

7. పాఠము

వచనము

ఈ నామవాచకములను మనము వాడుకొను నప్పు డేకవచనము నందో బహువచనము నందో వాడు మందుము

ఒక్క వస్తువును గుఱించి చెప్పునది యేకవచనము రెండు వస్తువులను గాని యంతకంటె నెక్కువ వస్తువులను గాని చెప్పునది బహువచనము

విభక్తులను గుఱించి మీరు తెలిసికొని యుంటిరిగదా అందుఁ బ్రథమా విభక్తి యెప్పుడును నామవాచకము నంటి యుండును ఆ వస్తువుతో మఱియొక వస్తువున కేదైన సం బంధము కల్గినప్పుడు గాని తక్కిన విభక్తుల ప్రసక్తి కలుగదు ఊరక యే వస్తువును గూర్చి ప్రస్తావించినను నది ప్రథమా విభక్తి యందే యుండును

రాముఁడు గోవిందుఁడు వనము ధేనువు

ఈ శబ్దముల యందలి ప్రత్యయములను జూడుము— డు ము వు— ఈ మూఁడు ప్రత్యయములే వీని చివరనున్నవి

వనములు ధేనువులు గొల్లలు మినుములు ఈ శబ్దముల చివరి లు ప్రత్యయమున్నవి

ఇవి చన్నియుఁ బ్రకృతమా వికృతి యందే యున్నవి

దు ము వు- ఈ ప్రత్యయము లేక వచనమును దెల్పును

లు ప్రత్యయము బహువచనమును దెల్పును

వచనము సంఖ్యను దెల్పును

ఏకవచనము	బహువచనము
ధేనువు	ధేనువులు
గృహము	గృహములు
వనము	వనములు
వసుడు	వసులు
సీత	సీతలు
గొడ్డు	గొడ్డులు
మనుష్యుడు	మనుష్యులు

ఇట్లు సాధారణముగ లు ప్రత్యయమును గలిపినచో బదములకు బహువచన రూపము లేర్పడును

ఇక్కడ నొక విషయమును గుర్తించుకో వలయును ప్రత్యయ మెప్పుడును ప్రకృతిపదిక మీఁదనే వచ్చును

రాముఁడు — ఏకవచనము

రాములు — బహువచనము

ఇందు రాము అను నది ప్రాతిపదిక లేక ప్రకృతి ఏకవచనము నందు దీనిపై డు ప్రత్యయము వచ్చినది– బహువచనమున దీని మీఁదనే లు ప్రత్యయము వచ్చి చేరినది

ఇందు నట్లఁ దేలిన దేమనఁగాఁ బ్రత్యయములు ప్రాతిపదిక మీఁదనే చేరునని

కాని యీ శబ్దము లందు మాత్రము

వనములు ధేనువులు మృగములు–

వనము	వనములు
ధేనువు	ధేనువులు
మృగము	మృగములు

వీనియం దేక వచనము నందలి ముకారము బహువచన రూపమునఁ గూడఁ గానఁబడు చున్నది ఇది యాగమ ముకారము గాని ప్రథమా విభక్తి ముకారము గాదని యెఱుంగునది

బహువచన ప్రత్యయమైన లు వర్ణము పరమగు చుండగాఁ గొన్ని శబ్దములకుఁ బలు విధములైన మార్పులు కలుగు చుండును

ఏకవచనము	బహువచనము
కొలుఁడు	కొలుము
నెయ్యుఁడు	నెయ్యురు
పగతుఁడు	పగతురు
బలియుఁడు	బలియురు
అల్లుఁడు	అల్లురు

ఈ పై శబ్దముల బహువచన రూపములలో లు' పర్త్యయమునకు బదులు రు పర్త్యయము వచ్చినది

ఇకారాంతములైన శబ్దములకు బహువచన లు ప్రత్యయము పరంబగు నపు డంతము నందున్న యికార ముకార మగును

కవి – కవులు	బలిమి – బలుములు
గిరి – గిరులు	చెలిమి – చెలుములు
హరి – హరులు	తెలి – తెలువులు
కలిమి – కలుములు	కూరిమి – కూరుములు.

రెండక్షరములు గలిగిన శబ్దము లికారాంతములైనచో వాని యందలి చివరి యికారమే ఉకారముగా మాఱినది అవి మూడక్షరములు గలిగిన శబ్దము లైనచో చివరి దానిలో పాము దాని కెనుక నున్న యికారము గూడ ఉకారముగా మాఱినది మూడక్షరమును గల శబ్దముల లోని

మూఁడవ యక్షరము నుత్తమ మందుము దాని వెనుక నున్న రెండవ యక్షరము నుపోత్తమ మందుము ఉపోత్త మేత్వం బున కుత్వ మగునని యెఱుంగ నగును

లు వర్ణము చేరునపుడు కొలన్వాదుల నువర్ణంబునకు ఁకు వర్ణం బగును ఆది యేకవచనమున నైకల్పికముగను బహువచనంబున నిత్యంబుగ నగును

ఏకవచనము	బహువచనము
కొండు కొలఁకు	కొండకులు
మార్గను మార్గకు	మార్గకులు
కలను, కలఁకు	కలఁకులు
కెరను కెలఁకు	కెలఁకులు

ఈ సై యుదాహృతి శ్దసి లేకొలన్వాదులు

ఇక్లేగోన్వాదులకు బహువచనం బున ఁగు వర్ణంబగును

గోను గోఁగు	గోఁగులు
రాను రేఁగు	రేఁగులు

నిత్య మనఁగాఁ దప్పక జరుగు మార్పు – నైకల్పిక మనఁగా నైనఁ గానచ్చును లేకపోయినఁ బోవచ్చు నని యర్థము ఈ పక్షములో మార్పు వచ్చి యొక రూపము రాక వేఱొక రూపము నుండును

చేను మున్నగు శబ్దములకు బహువచన లు ప్రత్యయము పరంబగు నప్పు డంత్యాక్షరము నిత్యముగ లోపించును

ఏకవచనము	బహువచనము
చేను	చేలు
రాయి	రాళ్ళు
వాగ్గాయి	వాగ్గాలు
కేయి	కేలు
వేయి	వేలు
మీను	మీలు
పేను	పేలు

ఆవు మొదలగు కొన్ని శబ్దములకు లు ప్రత్యయము పరము కాగా నంత్యాక్షరము నైకల్పికముగ లోపించును

ఆవు	ఆలు – ఆవులు
జాము	జాలు – జాములు
మీసము	మీసలు – మీసములు
చుట్టము	చుట్టలు – చుట్టములు

కొన్ని శబ్దముల లు వర్ణకమునకు బిందుపూర్వక డకారముగా మారిన రుకారము వచ్చును

ఆలు	ఆండ్రు
వేటకాడు	వేటకాండ్రు
విలుకాడు	విలుకాండ్రు

కొన్ని శబ్దము లుకారమున కలపుళకార మాదేశ మగును

నాగలి నాగళ్ళులు – నాగళ్లు – నాగండ్లు

రోఁకలి రోకళ్ళులు – రోకళ్లు – రోఁకండ్లు

గుమ్మడి గుమ్మళ్ళులు – గుమ్మళ్లు – గుమ్మడులు

ఏఱు ఏళ్ళులు – ఏళ్లు

పై శబ్దములలో నాగండ్లు రోకండ్లు మున్నగు రూపము లందు లుకారము నందలి యుత్వము లోపించుట గమనింప నగును ఇట్లే మఱికొన్ని శబ్దములం దీ యుత్వలోపము కాన నగు చున్నది

అనఁటి – అనఁటులు – అనంట్లు

ఏఁపు – ఏంట్లు

తేఁటి – తేంట్లు

కొన్ని శబ్దములలో బహువచనముపై మఱియొక బహువచన ప్రత్యయము కాననగును

వేటకాఁడు – వేటకాండ్రు – వేటకాండ్రురు–వేటకాఱు

కోడలు కోడళ్లు – కోడండ్రు – కోడండ్రురు

విలుకాఁడు విలుకాండ్రు – విలుకాఱు

ఒత్తుకాఁడు ఒత్తుకాండ్రు – ఒత్తుకాఱు

ఈ పై యుదాహరణములలో లు పర్యాయము లఘు శేషముగా మాఱుట గమనింపఁ దగును

ఈ విధముగ నామవాచకము లన్నియు నేక బహు వచనములలోఁ బ్రవర్తించు చుండును ఇందు ముఖ్యమైన విషయ మేమనఁగా నివి యన్నియుఁ బ్రథమావిభక్త్యంత పదములని గుర్తించుకొన దగును వీనికి నేదైన క్రియ తో నేదేని సంబంధము కలిగి నప్పుడు కాని తక్కిన విభక్తి ప్రత్యయ కలుగదు

అభ్యాసము

1 ఏకవచన బహువచనము లన్న నేమి?

2 బహువచన పర్యాయ మేది?

3 ఆది యొట్టి శబ్దములకు వచ్చును

4 బహువచన 'లు పర్యాయ మెం దెట్టి మార్పుల నొందును

5 ఆవు చేను కోడు శబ్దముల బహువచన రూపములను వ్రాసి నూత్రీకు లెప్పుడు

6 బహువచనమునై పుటియొక బహువచనపర్యాయము వచ్చు ననుట కుదాహరణము లిమ్ము

7. లు పర్యాయముతో గూడిన శబ్దము లే విభక్తి యుండును?

8. పాఠము

లింగము

మనుష్యుల యందు మగ ఆడు భేద మున్నదిగదా మగ వారిని జెప్పు పదము లన్నియుఁ బుంలింగవాచకము లని పిలువఁ బడును ఆడువారిని జెప్పు పదము లన్నియు స్త్రీ లింగ వాచకము లని యందురు మగ, ఆడు జాతులకు సంబంధించని పదము లన్నిటిని నపుంసక లింగ వాచకము లందురు

లింగ మనఁగా నుట్టు. ఒక పదముచేతఁ దెలియఁ బడునది మగవాఁడో, యాడుదియో రెండును గాని మఱి యొకటియో నిర్ణయించునది లింగము రాముఁడు- 'ఈ పదము నందలి డు' పర్యాయ మా శబ్దము చేతఁ దెలియఁ బడు వాఁడు మగవాఁడని తెలుపు చున్నది ఆ శబ్ద మేక వచన మని, బహువచన విభక్తి యని తెలుపునది కూడ నా పర్యాయమే ఇట్లు పర్యాయమే లింగ వచన విభక్తులను దెలుపుటకు లింగమై (గుఱుతై) యున్నది

చాకిత- ఈ పదము నందలి త ప్రత్యయము కూడ నా పదముచేతఁ దెలియఁబడునది స్త్రీ యని నిర్దేశించు చున్నది

ఓఘిరము- ఈ పదము నందలి ము ప్రత్యయము కూడ నా పదముచేత నిర్దిష్టమైనది నపుంసకలింగవాచక మని వెల్లడి చేయుచున్నది.

ఇట్లు ప్రత్యయములు భాష యందుఁ జేయు పనిని సరిగా గుర్తింప వలయును

పుంలింగ వాచకములైన పదములను మహద్వాచకము లందును

స్త్రీలింగ వాచకములైన పదములను మహతీవాచ కము లందును

నపుంసకలింగవాచకములైన పదముల నమహద్వాచ కము లందును

ఇట్లు స్త్రీ పుం నపుంసక లింగములను దెలుపు మహతీ మహా దమహద్వాచకముల భేదమును మనము ప్రత్యయమూ సహాయముననే తెలియఁ గలుగు చున్నాము

తెలుఁగులోఁ దర్పము తెద్భవ, దేశ్య శ్దము లని ముత్తెఱఁగు పదము లున్నవని మన మెఱుంగుదుము. వాని యందు బ్రత్యేకములైన ప్రత్యయములు మహతీ మహా దమహదర్థకముల భేదమును గలుగఁజేయు చున్నవి.

ఈ భేదమును నిరూపించుటలోఁ దెనుఁగు పదముల కొక తెన్నును దత్సమ పదములకు వేఱొక తెన్నును గన్పట్టను

తెనుఁగులో అయ్య కాఁడు ఆఁడు మున్నగు పర్యాయములు పుంలింగమును బోధించు చున్నవి.

రామయ్య వెంకయ్య పుల్లయ్య–

ఈ శబ్దములం దదుకు గొని యున్న అయ్య' శబ్దమును బుంలింగ పర్యాయముగా నెఱుంగవలయును

జూఁకాఁడు బేఁకాఁడు, కుంటెనకాఁడు–

ఈ శబ్దముల యంతఁ గాఁడు' పర్యాయము పుంలింగమును దెలిపఁజేయుచున్నది

మాఁడలాఁడు వ'లాఁడు చిన్నెలాఁడు

ఈ శబ్దముల యందుఁ బుంలింగద్యోతకముగా ఆఁడు పర్యాయము కనఁబడుచున్నది.

ఇఁక స్త్రీలింగమును దెలిపఁజేయు పర్యాయములు– అమ్మ ఆఁడి కత్తె త మొదలగునవి కానఁగు చున్నవి

రామమ్మ పుల్లమ్మ, వెంకమ్మ పోలమ్మ

ఈ పదములందు అమ్మ' యను పర్యాయము స్త్రీలింగమును దెలిపఁజేయు చున్నది

మాయలాఁడి బొంకులాఁడి వగలాఁడి-

ఈ పదముల యందు 'ఆఁడి' ప్రత్యయము స్త్రీత్వ మును దెలియఁజేయు చున్నది

పోటుకత్తె, అందకత్తె బేరకత్తె, సాగసుకత్తె-

ఈ పదములందు కత్తె ప్రత్యయము స్త్రీలింగమును తెలియఁజేయు చున్నది

చాకిత మాలెత బోయత-

ఈ పదము లందు త ప్రత్యయము స్త్రీత్వ ద్యోత కముగా నున్నది

అచ్చతెనుఁగు భాషలోఁ జాల వఱకు శబ్దముల నంటి కొని యే ప్రత్యయములును గానరావు ఇట్టి శబ్దములను వ్యాకరణ పరిభాషలో స్త్రీ నామ శబ్దము లనిరి అనఁగా వాని నంటికొని స్త్రీ పుంలింగ ద్యోతకములైన ప్రత్యయము లేమియు నుండవని యర్థము

అన్న - చెలియలు - అక్క-

తండ్రి - తల్లి

బావ - వదిన

మఱఁది - మఱఁదలు

కొడుకు - కూతురు

అల్లుఁడు - కోడలు

మామ – అత్త

రాజు – రాణి

ఈ పై శబ్దములజంటల నెదుట బదుటగాఁ జూపితిమి వాని నా శబ్దముఁకు స్త్రీలింగ రూపములుగా గ్రహింప రాదు శబ్దములకు స్త్రీలింగ రూపము లుండుట సంస్కృత భాషలో నున్నది గాని తెనుఁగులో నట్లు కాదు ఇం దుదాహరింపఁబడిన రాణి అత్త కోడలు తల్లి, వదిన మఱదలు, కూఁతురు శబ్దములు స్త్రీలింగములు, స్త్రీవాచకములైన ప్రత్యేక శబ్దములు అక్కఱ రాజు మామ అల్లుఁడు మున్నగు శబ్దములు పుంవాచకములైన పుంలింగ శబ్దములు

బోయ – బోయత

చాకలి – చాకిది

పాఱుఁడు – పాఱుది

ఇట్టి శబ్దము లందు మాత్రము ప్రత్యయము స్త్రీలింగ ద్యోతకమై పుం వాచకమునకే స్త్రీలింగ రూపము నిచ్చుచున్నది

ఇఁకఁ దర్శన శబ్దములలో స్త్రీ పుం విభేదము వేఱు ప్రత్యయముల నాశ్రయించి యుండును

పుంలింగము	స్త్రీలింగము
శ్రీమంతుఁడు	శ్రీమతి శ్రీమంతురాలు
బుద్ధిమంతుడు	బుద్ధిమతి బుదిమంతురాలు
ధనవంతుడు	ధనవతి ధనవంతురాలు

శ్రీమంతుఁడు, ధనవంతుఁడు మున్నగు శబ్దములు సంస్కృతమున మతుప్ పత్యయాంతములు

ఈ మతుప్ పత్యయము కొన్ని శబ్దముల మీఁద వత్ పత్యయముగా మాఱును విని పత్యయవిధ్యర్థ రూపము ధనవాన్ శ్రీమాన్ బుద్ధిమాన్ ఇట్లుండును సంస్కృతమున నీ శబ్దముల ద్వితీయావిభక్త్యేకవచనము శ్రీమంతమ్ ధనవంతమ్ ఇట్లుండును దానినిం తెనుఁగులో శ్రీమంతుఁడు ధనవంతుడు నను రూపములు వచ్చినవి.

ఈ శబ్దములకు సంస్కృత సంపదాయమును బట్టి శ్రీమతి, ధనవతి బుద్ధిమతి మున్నగు స్త్రీలింగ రూపములుండును తెనుఁగులో వీనికి మఱి యొక రూపము కూడ వచ్చును తెనుఁగులో ఆలు' శబ్దము స్త్రీలింగ ద్యోతకముగ నున్నది ఆలు శబ్దము పరమైనప్పుడు ము' గాగమము వచ్చి ధనవంతురాలు బుద్ధిమంతురాలు శ్రీమంతురాలు నను రూపము లేర్పడును

ఈ ఆలు' శబ్దముకొన్ని తెలుఁగు శబ్దముల మీఁదఁ గూడఁ జేసి స్త్రీలింగమును వెలియఁజేయు చున్నది

పేద	పేదరాలు
బీద	బీదరాలు
బాలెంత	బాలెంతరాలు

బాలెంత శబ్దము గూడ స్త్రీ వాచకమే కొమరాలు, జవరాలు గూడ నిట్టివే

ఈ ఆలు' శబ్దము మతుబంతములు గాని తల్లిమ శబ్దములపైఁగూడఁజేరి స్త్రీలింగమును దెలియఁజేయుచున్నది.

ధీమంతుఁడు	ధీమంతురాలు
వృద్ధుఁడు	వృద్ధురాలు
నీచుఁడు	నీచురాలు

సంస్కృతమున మతుబంతములైన శబ్దములు మూడు లింగము లందును వర్తించును

శ్రీమంతుఁడు శ్రీమతి శ్రీమంతము

ఆదేశము శ్రీమంతము ఆజాతి ధైర్యవంతము

ఇట్టి వాక్యములందు శ్రీమంతము ధనవంతము ధైర్యవంతము నను శబ్దములు నపుంసక లింగములు

సంస్కృతమున స్త్రీలింగ శబ్దములు సాధారణముగ ఈకారాంతములో, ఆకారాంతములో నై యుండును

7224

ఉపాధ్యాయుడు	ఉప ధ్యాయి ఉపాధ్యాయ
కోపి	కోపన
పరాక్రమశాలి	పరాక్రమశాలిని
ధీరుఁడు	ధీర
బ్రాహ్మణుఁడు	బ్రాహ్మణి
కవి కవయిత్ర	కవయిత్రి
సోదరుఁడు	సోదరి

తత్సమ భాషలో నీ పై రూపముల నన్నిటిని యథేచ్ఛముగ వాడుకొన వచ్చును

తెనుఁగులోఁ బశు పక్షి వాచకములును నచేతన వాచకములు నపుంసకలింగములు.

ఆవు గేదె ఎద్దు పులి, చేప. ఎలుఁగు–
పశువాచకములు

లావుక పూఁదేడు చిలుక నెమిలి–
పక్షి వాచకములు

గోడ గిన్నె, బల్ల చెంబు–
అచేతన ద్రవ్య వాచకములు

ఇట్టి శబ్దము లన్నియు నపుంసక లింగములే యని తెలియవలయును

ఇట్లు లింగభేదము వివరించుట వలన బ్రయోజన మేమి యని మీరు ప్రశ్నింప వచ్చును దీనికిఁ బ్రయోజన మున్నది

వాక్యరచనము చేయు నప్పుడు క్రియలతోఁ బని యుండును గదా కర్త యే లింగమున నుండిన గ్రియకూడ నదియే లింగమున నుండ వలయును

రాముఁడు వచ్చుచున్నది

సీత నవ్వుచున్నాఁడు

ఈ వాక్యములను జూచిన నీవు నవ్వుకొందువు గదా ఎందుచేత రాముఁడు పుంలింగము వచ్చుచున్నది యను క్రియ నపుంసక లింగమున నున్నది వచ్చుచున్నాఁడని పుంలింగాంత క్రియనే వాడవలయును ఇట్టి తప్పులు రాకుండుటకై శబ్దములకు లింగవ్యవస్థ యేర్పాటైనది దానిని బాలురు చక్కగా గుర్తింపవలయును

అభ్యాసము ౮

1 స్త్రీ పుంనపుంసకలింగ శబ్దములకు మఱియొక నామములను దెల్పుము

2 ఏఁగతుల స్త్రీ పుంలింగములకు దెలుపు ప్రత్యయము లేవి?

3 మను నర్థమున్న శబ్దములకు లింగమును బట్టి యొట్టి మార్పులు వచ్చును

4. సంస్కృతశబ్దములు స్త్రీలింగమున నే ప్రత్యయములను బొందవు

5 శబ్దములకు లింగ విభేదము చేయుట వలని ప్రయోజనమేమి?

9 పాఠము

సర్వనామములు

నామవాచకములకు బదులు వాడఁబడునవి సర్వనామములు అనఁగా వాక్యము నందు విశేష్యములకుఁ బునరుక్తి లేకుండఁ జేయునవి సర్వనామములు ఈ క్రింది వాక్యములు చూడుము

రాముఁడు ప్రొద్దుననే లేచును రాముఁ డన్నము తినును రాముఁడు చదువు కొనును, రాముఁడు బడికి వెళ్లును రాముఁడు మంచివాఁడు

ఈ వాక్యము లన్నిటి యందును రాముఁడే కర్త. అన్నిటి యందును వాని పేరును మఱల మఱలఁ జెప్పవలసి వచ్చుచున్నది గదా ఒక్కొ శబ్దమును బలుమాఱు లుచ్చరించుట వలన విసుగు పుట్టును గదా ఆ విసుగు లేకుండఁ జేయుటకై సర్వనామములను వాడినచో నా వాక్యములు రమ్యతరములుగా నుండును

రాముఁడు ప్రొద్దుననే లేచును వాఁడన్నము తినును

వాడు చదువు కొనును వాడు ఒడికి వెళ్లును, వాడు మంచివాడు

వాడు వీడు అతడు నేను నీవు అది ఇది ఎవడు ఎవతె మున్నగునవి సర్వనామములు

వీనిని కొన్ని భాగములుగా విభాగించి కొందఱు కొన్ని పేర్లు పెట్టిరి

సర్వనామములు మూడు పురుషలను బొందును

పురుషలు మూడు ప్రథమ పురుష మధ్యమ పురుష, ఉత్తమ పురుష

ఎదుకు బరోక్షమున నున్న పురుషుని గాని ప్రియా దుఁ ను గాని నిర్దేశించునది ప్రథమ పురుష మనఁబడును.

వాడు అతడు అది మొదలగునవి ప్రథమపురుష సర్వనామములు

ఎదుకు బ్రత్యక్షము నందున్న పురుషుని గాని స్త్రీని గాని నిర్దేశించునది మధ్యమ పురుషము

నీవు మీరు మొదలగునవి మధ్యమపురుష సర్వనామములు.

తన్నుఁ గూర్చి మాట్లాడే తెలియఁ జేయునది యుత్తమ పురుష మనఁబడును

నేను మేము మొదలగునవి యుత్తమ పురుష సర్వనామము లనంబడును

వాడు ప్రథమ సీపు మధ్యమ నే నుత్తమ యను వానుక లోకములోఁ బాతుకొని పోయినది

ఒక విధముగాఁ జూచినచో సర్వనామములు పురుష ద్రవ్య నిర్దేశమునకే యుద్దిష్టములని చెప్పవచ్చును

అస లీ సర్వనామము లన్నియు ఆ ఈ ఏ– అను నిర్దేశార్థవ్యయముల నుండియే పుట్టినట్లు తెలియ వచ్చును

ఆ– ఆఁడు (ఇది వానుకలో లేదు గాని గ్రామ్య భాషలో నున్నది)

వాఁడు (ఆఁడు శబ్దమునకే ముందుగా నచ్' ఆగమము వచ్చినది)

ఈ– ఈఁడు (ఇదియును గ్రామ్యమునందున్నది)
వీఁడు (ఈఁడు శబ్దమునకేముందు వడాగమము)

ఏ ఏఁడు } రెండును గ్రాంథికములు వ్యాకరణ
వేఁడు } సమ్మతములు

ఈ పై వానిని బరిశీలించినచో బ్రథమపురుషను డు పర్యాయమే నిర్దేశించు చున్నవి

ఈ పై సర్వనామము లన్నియు బ్రథమ పురుషనే తెలియఁజెయుచున్నవి

కాని కొంతలు వాఁడు అనుపది పురుష సర్వనామ మనియు (Personal Pronoun)

వీడు నిర్దేశక సర్వనామ (Demonstrative Pronoun) మనియు

వేడు ఎవడు మొదలగునవి ప్రశ్నార్థకము (Interrogative Pronouns) లనియు వకీకరణము చేసిరి

ఏ విధముగా వర్గీకరణ మొనర్చినను సర్వనామములు చేయు పని యొకటియే అది నిర్దేశము విశేష్యములకు బదులుగా వాడబడుట వాని ప్రధాన ప్రయోజనము

సర్వనామములు కూడ నామవాచకము వలె నే లింగ వచన విభక్తులను బట్టి రూపాంతరముల నొందు చుండును

వాడు	ఆమె	అది
వీడు	ఈమె	ఇది
ఎవడు	ఎవతె	ఏది

ఈ మొదటి రూపములు పుంస్త్రీ నపుంసకలింగమును ప్రత్యేకమును

ఇవ్వి వచనమును బట్టియు నివి రూపమొందును

వాడు	వారు
వీడు	వీరు
ఏడు ఎవడు	ఏరు ఎవరు

ఇంక విభక్తులను బొందినప్పు డీ సర్వనామములు పొందు మార్పులను ముఖ్యముగ గమనింప వలసి యుండును.

వాఁడు	వారు	ప్రథమ
వానిఁ	వారిఁ	ద్వితీయ
వానిచేఁ	వారిచేఁ	తృతీయ

ఇట్లే తక్కిన విభక్తుల నెఱుఁగ వలయును. స్త్రీలింగము లంటలి విశేషమును గమనింపుము

ఆమె	వారు
ఆమెను	వారిని
ఆమెచేఁ	వారిచేఁ.

తెక్కిన విభక్తి రూపాయములు నపుంసకలింగ రూప ములఁ గాంచుఁడు

అది	అవి	ప్రథమ
దానిఁ	వానిఁ	ద్వితీయ
దానిచేఁ	వానిచేఁ	తృతీయ

దానియందుఁ వానియందుఁ సప్తమీ.

తక్కిన విభక్తులను వీనిని బట్టి యూహింప వచ్చును

ఇక మధ్యమపురుషను దెలుపు సర్వనామములు గూడ లింగ వచన విభక్తులను బట్టి యిట్లే కొన్ని మార్పుల నొందును

నీవు	మీరు
నిన్నున్	మిమ్ములన్
నీచేన్	మీచేన్
నీకొఱకున్	మీకొఱకున్

ఇత్యాదు లూహ్యంబులు ఈ మధ్యమపురుష సర్వనామంబుల లింగ భేదము లేదు వచన విధక్రి భేదము మాత్రమే యున్నది

ఇట్లే యుత్తమపురుష యందును లింగభేదము పాటింపఁబడదు.

నేను	మేము
నన్నున్	మమ్మున్
నాచేతన్	మాచేతన్
నాకొఱకున్	మాకొఱకున్.

ఇత్యాదు లూహ్యంబులు

ఈ సర్వనామము లా యా సందర్భముల ననేక రూపాంతరముల నొందును

ఆమె, ఆపె ఆకె ఏమె ఏపె ఏకె

ఎవఁడు వేఁడు ఎవ్వఁడు ఏఁడు ఏవాఁడు ఎవము, ఎవ్వాఁ ఎవ్వఁ ఏవాఁ ఏఁ

అది అద్ది అచ్చ్యది ఆయది అవి అవ్వి ఆచవి అచ్యవి

ఎవడె ఎవతుక ఎనుక ఎవరిత.

నేను నేము ఏము మమ్మలక్.

ఇ ల్లివి చనేకరూపాంతముల కొందుచుండును

సర్వనామములు కొన్ని ప్రత్యేక సందర్భముల యందు సంబంధ సర్వనామము లని పిలువఁ బడును (Relative Pro 10 ins)

నన్నెవఁడు కొట్టెనో వాఁడే వీఁడు

ఈ వాక్యమును బరిశీలింపుఁడు ఇంకలి ఎవఁడు వాఁడు, వీఁడు అను సర్వనామములు వాక్యాన్వయమున నొక దాని కొకటి ఉపేక్షకములుగా నున్నవి అందుచేత వీనిని సంబంధ సర్వనామము లంసుసు కాని యీ సంజ్ఞ వాక్యార్థ విశిష్టను బట్టి చేఁబడినది గాని సర్వనామముల యందలి సహజలక్షణము కాదు

సంఖ్యావాచకము లన్నియు సంఖ్యాసర్వనామము లని పిలువఁ బడును

ఒకటి రెండు మూఁడు పది మొదలగు సర్వ సంఖ్యావాచకములును సర్వనామములే అవియు లింగ వచన విభక్తులను బట్టి మార్పు నొందు చుండును

ఒకఁడు ఒకతె ఒకటి

ఇరువురు పురుషులు ఇరువురు స్త్రీలు రెండు చెప్పు వేవురు ముప్పైదువలు వేయి రాళ్లు వేయి నగలు. పది వేవురు వీరులు పదివేల నమస్కారములు

ఇవి యన్నియు సర్వనామము లని గుర్తించుకొన వలయును

ఇట్లు సర్వనామములు పలు విధములై యుండి వాక్యములందు నామవాచకములు చేయు పనినే నెఱవేర్చు చున్నవి నామవాచకముల వలెనే లింగ, వచన, విభక్తులు గలిగి మూడు పురుషల యందును వర్తించుచు నా యా లింగ వచన పురుషల ననుసరించి యేర్పడు క్రియలతో సమన్వయించు చున్నవి

వర్తమాన కాలము

వాడు వచ్చుచున్నాడు ఆమె వచ్చుచున్నది	వారు వచ్చుచున్నారు.
అది వచ్చుచున్నది	అవి వచ్చుచున్నవి
నీవు వచ్చుచున్నావు.	మీరు వచ్చుచున్నారు
నేను వచ్చుచున్నాను	మేము వచ్చుచున్నాము.

భూతకాలము

వాడు వచ్చెను ఆమె వచ్చెను	వారు వచ్చిరి

అది వచ్చెను	అవి వచ్చెను.
నీవు వచ్చితివి.	మీరు వచ్చితిరి
నేను వచ్చితిని	మేము వచ్చితిమి

భవిష్యత్ కాలము

వాడు రాగలడు. ఆమె రాగలదు.	వారు రాగలరు
నీవు రాగలవు.	మీరు రాగలరు
నేను రాగలను	మేము రాగలము.

తద్ధర్మము

వాడు వచ్చును ఆమె వచ్చును.	వారు వత్తురు.
అది వచ్చును.	అవి వచ్చును
నీవు వత్తువు	మీరువత్తురు
నేను వత్తును	మేము వత్తుము

ఇందు భూత భవిష్యత్, తద్ధర్మ కాలములలో నపుం సక లింగ బహువచన క్రియలు కూడ వాని యేక వచనముల మాదిరిగనే యుండుట గమనింపఁ దగును

ఈ విధముగా సర్వనామముల యొక్క పురుష వచన, లింగములను బట్టి క్రియలు కూడ మారుచుండు నని బాల

కులు గట్టిగా గుర్తుంచు కొనవలయును. ఇది జ్ఞాపకమున్న చో వాక్యరచన నిర్దుష్టముగాఁ జేయవచ్చును

అభ్యాసము ౯.

1 సర్వనామము లన నేమి? అవి యేమి చేయును

2 సర్వనామముల నెన్ని వర్గములఁ జేయవచ్చును

3. ప్రథమ లనఁగా నేమి? అవి యెన్ని. ఉదాహరణము లిమ్ము

4 సర్వనామములను బట్టి క్రియ లెట్లు మాఱును? ఎందుకు మాఱవలయును.

5 వ్యాసవచనము నందు ముఖ్యముగ జ్ఞాపకముంచుకోఁదగిన విషయ మేమి?

10. పాఠము

భాషా భాగములు

(సింహావలోకనము)

భాషాభాగములు ఆఱు అని తెలిసికొంటిమి వానిలో నామవాచకములు సర్వనామములను చూర్చి కొంతవఱకు చదివి కొంటిమి. ఇఁక మిగిలిన భాషాభాగములు నాలుగు

1 విశేషణము 2 క్రియ

3 అవ్యయము 4 సముచ్చయము

ఈ నాలుగు భాషాభాగములను గూర్చి కూడ నైదవ తరగతిలో నేర్చికొంటిమి ఇక్కడ వానిని గూర్చిన కొన్ని విశేషముల నేర్చికొందము

విశేషణము

విశేష్యములో నున్న విశేషమును దెలుపునది విశేషణము అనగా నామవాచకములోని వ్యత్యేక లక్షణమును దెలియఁజేయునది విశేషణ మని యెఱుంగఁదగును

విశేషణములును నామనాచకము లే వాని ధర్మమును

బట్టి కొన్ని నామవాచకములే విశేషణములుగాఁ జెప్పఁ బడును

నల్లయావు తెల్లదామర, చక్కని బాలుఁడు అందమైన నగ ఈ సమాసములలోని నల్ల తెల్ల, చక్కని, అందమైన– ఇవి నలుపు తెలుపు చక్కన అందము– అనఁ బడు నామవాచకముల వికారములే కావున కొన్ని నామవాచకములే యవి చేయు పనిని బట్టి విశేషణము లని పిలువఁబడు చుండునని తెలిసుకొనవలయును

విశేషణములు జాతి గుణ క్రియాద్రవ్యములను బట్టి నాలుగు తెఱఁగులై యుండును

బాహ్మణ బాలుఁడు అడవిచెట్టు క్షత్రియుఁడు, కొత్త పల్లి

ఈ సమాసము లందలి విశేషణము లా యా వస్తు విశేషముల జాతిని దెలుపుచున్నవి కావున నివి జాతివాచక విశేషణములు

నల్ల యావు తెల్ల దామర అల్లరి బాలుఁడు పింగారపు రైక, ముద్దుల చెల్లెలు విషబీజము

ఈ సమాసము లందలి విశేషణము లా యా ద్రవ్యముల స్వభావమును లేక గుణమును దెలియఁజేయు చున్నవి గావున నివి గుణవాచక విశేషణములు

కొయ్యపీట నారబట్ట గాజుబొమ్మ రాతినార పసపుముద్ద, కుంకుమ బొట్టు

ఈ సమాసముల యందలి కొయ్య మున్నగు విశేషణము లాయా ద్రవ్యముల యందలి ద్రవ్యములను దెలియ జేయుచున్నవి గావున నివి ద్రవ్యవాచక విశేషణములు

క్రియా విశేషణములు

క్రియా విశేషణములు రెండు తెఱఁగులు

1 క్రియావిశేషణములు

2 క్రియాజన్య విశేషణములు

క్రియా విశేషణములు క్రియ యొక్క స్వభావమును లేక పరికారమును దెలియఁ జేయును

వాలి చక్కగా వీచెను.

ఆమె నెమ్మదిగా నడచెను

బాలుఁడు బాగుగాఁ జదివెను

ఆ పిల్ల బిగ్గరగా నేడ్చెను

కాని చక్కగా వీచె ననుఁ వాక్యమునఁ జక్కగా' నను విశేషణము వీచుట యను క్రియ యొక్క స్వభావమును లేక పరికారమును దెలియఁజెయు చున్నది ఇట్లే తక్కిన వాని నెఱుంగ నలయును

క్రియాజన్య విశేషణములు విశేష్యవాచకమైన పదార్థము సద్యస్కాలమునఁ జేయుచున్న క్రియను సూచించును

వచ్చుచున్న వీడు

వచ్చిన బాలుడు

రాగా యాపది

వచ్చు వాడు

ఈ పై విశేషణములు క్రియాజన్య విశేషణములు. ఇవి కాలమును బట్టి ముఖ్తె అంగులుగను క్రియాస్వభావమును బట్టి యొక తెఱంగున్నై వర్తి క్రియకు వాటగు విధముల క్రియావిశేషణము లేర్పడును తద్ధర్మార్థక క్రియాజన్య విశేషణములలో ఎడు ఎడి ప్రత్యయములలో గూడినవి మఱి రెండు కలియును

నచ్చెడి బాలుడు

నచ్చెడు బాలుడు

వీనిలో గూడి యీ క్రియా విశేషణము లాఱు విధములు లగు చున్నవి

విశేషణములలో విధేయ విశేషణము లని యొక తెఱగున్నది

రాముడు బలవంతుడు శ్రీముడు మహోదాయుడు హనుమంతుడు దివ్య వీక్షి

ఈ వాక్యములందు విశేషణ పదములు విశేష్యముల తదుపరి యుండి వారి వారి గుణ విశేషమును దెలియఁజేయు చున్నవి- ఇట్టి వానిని విధేయ విశేషణము లందురు

క్రియ

వాక్యమునఁ గ్రియ మిక్కిలి ప్రధానమైనది క్రియ లేని వాక్యము ప్రాణములేని దేహము క్రియ యనఁగాఁ బని యని మీకుఁ దెలియునుగదా క్రియ యెప్పుడును గాలము నాశ్రయించి యుండును కాలము మూఁడు విధములు

వర్తమానము భూతము భవిష్యత్తు— ఇవి గాక వేఱొంగు భాషలోఁ దద్ధర్మ క్రియ యని యున్నది తద్ధర్మము క్రియ యొక్క స్వభావమును దెలిపుఁజేయును

వచ్చుచున్నాడు-	వర్తమానము
వచ్చెను-	భూతము
రాఁగలఁడు-	భవిష్యత్తు
వచ్చును-	తద్ధర్మము.

ఇట్లు యున్ని క్రియలకుఁ దెలియునది

క్రియలు కూడ నామ సర్వనామముల వలెనే లింగ, వచన పురుషలను బట్టి మాఱుచుండును అనఁగాఁ గ్రియ మాఱదు క్రియా వాచకము మాఱదు మాఱునది యెట్లఁ బర్త్యయమే నామవాచకము గాని సర్వనామము గాని యే లింగ వచనముల గలిగి యుండునో క్రియకూడఁ దదను గుణమైన లింగ వచన, పురుషలనే పొందియుండును అనఁగా నా యా లింగ వచన పురుషలకు సంబంధించిన పర్త్యయములను గలుపుకొని రూపాంతరము నొందును ఈ విషయ

మును మీకు సర్వనామ ప్రకరణమున ననగాఁ దొమ్మిదవ పాఠాంతమునఁ జెప్పియుంటిమి ఆ విషయమును గుర్తెఱింగి బాలురు వాక్య నిర్మాణము చేయవలసి యుండును.

అవ్యయములు

అవ్యయములు లింగ వచన విభక్తులతో సంబంధము లేని కొన్ని శబ్దములు. వాక్యము నందలి నామవాచకములు, సర్వనామములు క్రియలు నెన్ని విధముల మార్పునొందినను నవ్యయములు మాత్ర మెన్నటికిని మార్పు నొందవు

ఆహా గాలి యెంత చల్లగా నున్నది

అబ్బో వీరెంత మూర్ఖులు

ఛీఛీ ఈ యడవి యెంత ఘోరముగా నున్నది.

ఈ వాక్యము లందలి ఆహా అబ్బో ఛీఛీ యను నవి యవ్యయములు ఇవి యెప్పుడును మాఱవు

అవ్యయములు ప్రతిపదోక్తములు లాక్షణికములు నని రెండు విధములు

ప్రతిపదోక్తములు శబ్దము పుట్టుకలోనే యవ్యయ ములుగా నున్నవి

అక్కటా ఆహా, అయ్యో, కావున, మిగుల, సీసీ అంతయున్ వలెన్ పోలెన్ మఱియున్

ఇట్టివి ప్రతిపదోక్తావ్యయములు

లాక్షణికావ్యయములు కొన్ని వ్యాకరణవిధులచేత నేర్పడినవి

అసమాపక క్రియ లన్నియు లాక్షణికావ్యయము లని మొఱుంగ దగును

పచ్చిన్ రాన్ వచ్చుచున్ వచ్చి రాక- ఇట్టివి లాక్షణికావ్యయములు

సముచ్చయము

తెనుఁగులో ఉ' యనున దొక్కటియే సముచ్చయ మనియు నది యకార ఏకారాంత శబ్దములపై యు గను ఉకారాంత శబ్దముల మీద ను' గను మాఱునని యు మీ రైదవ తరగతి చందు జదువుకొని యుంటిరి

హరియు రాముడును వచ్చిరి.
సీతయు రుక్మిణియు నవ్విరి.
శంభుఁడును కృష్ణుఁడును బోరిరి.
కూఁతయు మొఱ్ఱయు లేకుండెను

కొందఱు వాక్యములోని దళములను గలుపు నట్టి చ్యవ్యయములను గూడ సముచ్చయము లందురు

రాముఁడు కాని కృష్ణుఁడు కాని యచ్చటికి వెళ్లవలయును

ఆతఁడు సందియో లేక హీనార్థగర్భుఁడో యై యుండ వలయును

ఇట్లు వాక్యదళములను గలుపునవి సముచ్చయము లనుట కన్న వాని నవ్యయములనుటయే సరియైన పద్ధతి యగును

అభ్యాసము ౧౦

1 విశేషణము లెన్ని విధములు.

2 విధేయ విశేషణము లన నేమి?

3 క్రియలలోఁ కాలములను బట్టి మార్పు లెన్ని జరుగును.

4 అవ్యయము లెన్ని విధములు? ఉదాహరణము లిమ్ము

5 సముచ్చయ మన నేమి

6 వాక్య దళముల గలుపు వాని నే మనవలయును

11. పాఠము

సంధి

మనము మాటలాడు నప్పుడు మాటలను గలిపి మాట్లాడుదుము. ఇది మన దేశీయుల యలవాటు సంస్కృత భాష యందును దెనుఁగు భాష యందును వాక్యముల నిర్మించు నప్పుడు పదములను గలిపి మాట్లాడుదుము వ్రాయుదుము

సాధారణముగ మన మిండ్లలో మాటలాడుచది గ్రామ్యమే

నీ వొస్తే నే నొక రూపాయిస్తా

ఈ వాక్యమును జూడుము ఇది గ్రామ్యభాష కిట్లు మాట్లాడుట గాని వ్రాయుట గాని తప్పు

పై వాక్యమును బరిశుద్ధముగ ననగా వ్యాకరణ నియమాను సారముగ వ్రాయవలయు నన్నచో నిట్లు వ్రాయవలయును

నీవు వచ్చిన నే నొక రూపాయి నిత్తును

ఇట్లు నిర్దుష్టమైన వాక్యరచన చేయుటకు శబ్ద జ్ఞాన మును సంధిజ్ఞానము నావశ్యకము

సంధి యనగా రెండు మాటల కలయిక. కలియుట యనఁగా మొదటి పదము యొక్క చివరి యచ్చును రెండవ పదము యొక్క మొదటి యచ్చును గూడి యొకటి యగుట.

రాముఁడు+అతఁడు=రాముఁ డతఁడు. మొదటిపదము లోని చివరి యచ్చు డుకారములో నున్న యుకారము. రెండవ పదములోని మొదటి యచ్చు అకారము. ఈ రెం డును గలసి యనఁగా మొదటి పదము చివరనున్న యుకా రము పోయి రెండవ పదము మొదట నున్న యకారము మిగులును

రాముడ్+ఉ+అతఁడు

ఇందలి ఉకారము లోపించును అప్పుడు డ్+అ=డ' యై రాముఁ డతఁ డని రూప మేర్పడును

అకార సంధి

అకారమున కచ్చు పరంబగు నపుడు సంధి బహుళ ముగా నగును

బహుళ మనఁగా నాలుగు విధము లని తెలిసికొన వలయును

రామ + అయ్య = రామయ్య

పుల్ల + అమ్మ = పుల్లమ్మ

చింత + ఆకు = చింతాకు

ఇది నిత్యసంధి. ఇట్టి మాటలయందు మొదటి పదము చివర నున్న అకారము రెండవ పదము మొదట నున్న అకారముతో బూర్తిగా గలసి పోవును అపుడు రామయ్య పుల్లమ్మ మొదలగు రూపము లేర్పడును

మేన + అత్త = మేనత్త మేనయత్త

మేన + అల్లుడు = మేనల్లుడు మేనయల్లుడు

ఇది వైకల్పిక సంధి అనగా నిత్య సంధి యైనప్పుడొక రూపమును సంధి రానప్పుడు యడాగమమై మఱి యొక రూపమును వచ్చును.

సంధి రానిచోట అకారము కొత్తగా వచ్చిచేరునని గుర్తుంచుకో వలయును

వెల + ఆలు = వెలయాలు

ఇది సంధి యెప్పుడును గాని సందర్భము సంధి రాక పోవుట వల్ల యడాగమమైనది వెలాలు అని యెప్పుడును నిత్యసంధి కాదు

ఒక + ఒక = ఒకానొక ఒకొక.

ఒకొక యన్నప్పుడు నిత్యసంధి- ఒకానొక యన్నప్పుడు పూర్తిగా నన్యస్వరూపము

ఇట్లు బహుళ విధి నాలుగు తెన్నులుగా నుండును

స్త్రీవాచక తత్సమ సంబోధనాంత శబ్దములకు సంధి లేదు

స్త్రీవాచకము లనగా అమ్మ సీత, భామ మొదలైన శబ్దములు వీని కచ్చు పరమైనచ్చుకు సంధిరాదు సంధి రాక పోవుట వలన యడాగమ మగును

అమ్మ + ఇచ్చెను = అమ్మయిచ్చెను

అమ్మిచ్చెనని యెప్పుడును గాదు

సీత + అడిగెను = సీత యడిగెను

భామ + ఏడ్చెను = భామ యేడ్చెను

తత్సమ శబ్దముల చివరమున నున్న యకారమున కచ్చు పరమైనను సంధిరాదు

హంస + ఎలుంగెను = హంస యెలుగించెను.

బ్రహ్మ + ఆశీస్సులిచ్చెను = బ్రహ్మయాశీస్సులిచ్చెను

విద్య + ఇది యే = విద్య యిదియే.

సంబోధనాంతముల యకారమున కచ్చు పరమైనను సంధి లేదు

ఓ రాముడ + ఇటి రా = ఓ రాముడ యిటిరా

ఓ వృక్షమ + అందుకో = ఓ వృక్షమ చందుకో.

ఇకార సంధి

ఏమ్యాదుల యికారమున కచ్చు పరమైనప్పుడు సంధి నైకల్పికముగా నగును.

ఏమి, ఏది ఏవి, ఇది ఇవి, మఱి- ఇత్యాదులు ఏమ్యాదు లనఁబడును.

ఏమి+అడిగితివి=ఏమడిగితివి ఏమి యడిగితివి

ఏది+యిచ్చెను=ఏదిచ్చెను ఏదియిచ్చెను.

ఇది+ఏమి=ఇదేమి ఇదియేమి

మఱి+ఇంత=మఱింత, మఱియింత

సంధి వచ్చి యొక రూపమును సంధి రాక యడాగమ మైనప్పుడు వేఱొక రూపము నగుచుండుట గమనార్హము

మధ్యమపురుష క్రియల యందలి యికారమున కచ్చు పరమైనచో సంధి నిత్యము

ఇచ్చితివి+అపుడు=ఇచ్చితివపుడు

వచ్చితివి+అపుడు=వచ్చితి వపుడు

అడిగితిరి+అంత=అడిగితి రంత

పొంగితిరి+ఏమి=పొంగితి రేమి

ప్రథమోత్తమ పురుష క్రియల యికారమున కచ్చు పరమగునపుడు సంధి నైకల్పికముగా నగును.

చదివిరి + అపుడు = చదివిరపుడు, చదివిరియపుడు

కూర్చుండిరి + అంత = కూర్చుండిరంత కూర్చుండిరియంత

అడిగితిని + అపుడు = అడిగితినపుడు, అడిగితిని యపుడు

అడిగితిమి + అపుడు = అడిగితిమపుడు, అడిగితిమియపుడు

ఉకార సంధి

ఉకారమున కచ్చు పరమైనచో సంధి నిత్యముగా నగును.

రాముఁడు + అతఁడు = రాముఁ డతఁడు

ధేనువు + అది = ధేనువది

శంభుడు + అండెను = శంభుఁ డండెను

ఇట్లే ఇకార-నవియుఁ దెలియవలయును.

ఈ ఉకారమునకును బరమగు నచ్చునకును మధ్యగా దుగాగమమున్న చో సంధి వైకల్పికముగ నగును.

వచ్చుచున్ + అతఁడు = వచ్చునతఁడు వచ్చుచునతఁడు

కొనకున్ + ఇచ్చె = కొనకిచ్చె, కొనకునిచ్చె

అందున్ + అదికెను = అందదికెను, అందునదికెను

ఆజాదిప్రత్యయ సంధి

ఆజాది ప్రత్యయము లచ్చులకు బరమైనప్పుడు సంధి నిత్యముగా నగును

దోసిలి + ఎడు = దోసెడు. (లి' వర్ణము లోపించును)

మానిక + ఎడు = మానెడు. (క' లోపించును)

చింత + ఇంచు = చింతించు.

తిలక + ఇంచు = తిలకించు

కంప + ఇల్లు = కంపిల్లు

భాస + ఇంచు = భాసించు.

అభ్యాసము ౧౧

1 సంధి యనగా నేమి? సంధిస్థాన ముంకువల్లఁ బ్రియో జన మేమి?

2. సంధి నియమ మే భాషలందు మాత్రమే యున్నది

3 బహుళ మనగా నేమి? ఉదాహరణము లిమ్ము.

4. పూర్వపదము నందలి యిఁకారముపై దగితముండి దాని కచ్చు పరమైన సంధి యెల్లగును

5. యడాగమ మన నేమి? అది యెప్పుడు వచ్చును

6. అజాది పర్యాయములు పరమైనప్పు డెల్లు సంధి యగును? ఉదాహరణము లిమ్ము.

12. పాఠము

విరామ సంజ్ఞలు

వాక్యములను వ్రాయుటలోఁ గొన్ని సంజ్ఞలను వాడుట మంచిది. భావము పూర్తియైనప్పుడు, వాక్యము లోని యొక దళ మంతమైనప్పుడు వాక్యము పూర్తియైనప్పుడు గొన్ని గుర్తులను బెట్ట వలయును. వానికే విరామ సంజ్ఞ లని పేరు

ఒక వాక్య మెప్పుడును గొన్ని దళములతో ననఁగాఁ గొన్ని యవయవ వాక్యములతోఁ గూడి యుండును. ఈ క్రింది వాక్యమును జూడుము

రాముఁడు సముద్రము దాటి లంకఁ జేరి రావణుని జంపెను

ఇందు రాముఁడు చేసినది మూఁడు కృత్యములు

సముద్రము దాటుట యొకటి, లంకఁ జేరుట రెండవది, రావణుని జంపుట మూడవది– వాక్య మీ మూఁడు కృత్యములను జెప్పుచున్నది. ఆ భావము లొక్కొక్కటి పూర్తియైన తరువాత 'ఏకదేశాంశకము' (రామా) పెట్టినచోఁ

జదువు వానికిఁ దేలికగాఁ దెలియును కావున నా వాక్యము నిట్లు వ్రాయవలయును.

రాముఁడు సముద్రము దాటి లంకఁజేరి రావణుని జంపెను

మహావాక్యములలో రెండు సమాపక వాక్యములు కలసి యుండును సమాప్తి పొందిన రెండు క్రియలను గలిపి యొక్కటియే వాక్యమునందుఁ బొదుగుచుకు అట్టిచో నొక క్రియ పూర్తియైనదని తెలుపుటకు అర్ధాంశబిందువు (Semi - Colon) అను గుర్తును వేయవలయును

రాముఁడు రావణుని జంపెను లోక మంతయు సంతసిల్లెను

ఈ పై వాక్యము రెండు సామాన్య సమాపక వాక్యముల కూటమి మొదటి సామాన్య వాక్యము పూర్తియైన తరువాత నీ అర్ధాంశబిందువును బెట్టుట తగును

అభ్యాసము ౧౭

1. ఏకదేశాంశక మన నేమి?
2. అర్ధాంశబిందు వన నేమి?
3. విరామ సంజ్ఞలవల్లఁ బ్రయోజన మేమి?

72,241